SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక




సంపుటి: 18 | సంచిక: 354 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



## 13న ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి

ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ

.. వివరాలు 3లో



## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

కేసులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం

.. వివరాలు 3లో



## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్

.. వివరాలు 3లో



### రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు

# పూర్తి చేయండి

## కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు
- పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్
- రైల్వే అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్య మంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖా భివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టి లో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రో డ్డు, పోర్ట్ కనెక్టివిటీని అధునాతనంగా అభివృద్ధి చేయా లన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై

మిగతా 2 లో



## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- అధికారులకు సీఎం అప్రమత్తం
- సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశం



## బీసీ రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్

రాజ్‌భవన్ అధికారుల వివరణ

02

### సీఎం అంటే..

# కామన్ మ్యాన్

## మీరూ అదే పాటించండి..

## బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి

- ప్రభుత్వ విజయాల్లో కలెక్టర్లే కీలకం
- నా ఆలోచనలు, అంచనాలు అందిపుచ్చుకోండి
- జిల్లాల కొత్త కలెక్టర్లతో సీఎం చంద్రబాబు



**అమరావతి:** రాష్ట్రంలో 12 జిల్లాలకు గురువారం కొత్త కలెక్టర్లను నియమించారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. సమర్ధవంతమైన పాలన అందించే విషయంలో వారికి దిశా నిర్ధేశం చేశారు. 360 డిగ్రీల్లో పనితీరు పరిశీలించి మీకు కలెక్టర్లుగా అవకాశం ఇచ్చాను.. నా ఆలోచనలు, అంచనాలు అందుకోండి... బెస్ట్ పెర్ఫామెన్స్ ఇవ్వండి

మిగతా 5 లో



## నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం

వివరాలు 5వ పేజీలో



## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసం ఎందరో ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులోఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మిగతా 2 లో

### గ్రూప్-1 అవకతవకలపై

## నిగ్గు తేల్చాలి

సర్కార్‌ను యువత క్షమించదు

ట్వీట్ చేసిన కేటీఆర్

03






### గ్రూప్-1పై అప్పీల్ చేయనున్న

## టీజీపీఎస్సీ



## హైదరాబాద్‌లో కుండపోత

విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్

### ఏపీ లిక్కర్ స్కాంలో

## సిట్ ముమ్మర దర్యాప్తు


జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్‌రెడ్డి కంపెనీల్లో సోదాలు

5




# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## కీలక నేత సహా 10 మంది మావోయిస్టుల మృతి



- ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భద్రతా బలగాలకు భారీ విజయం
- గరియాబంద్ జిల్లాలో జరిగిన భీకర ఎన్‌కౌంటర్
- పది మంది మావోయిస్టులు హతం
- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణ

**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గరియాబంద్ జిల్లాలో గురువారం భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో ఒక కీలక నేతతో సహా పది మంది మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్

మిగతా 2 లో



# ఓట్ చోరీపై అణుబంబు లాంటి ఆధారాలు

**పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్**

**లక్నో, సెప్టెంబర్ 11:** ఓట్ చోరీ గురించి త్వరలో అణుబాంబు లాంటి ఆధారాలు వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో హైడ్రోజన్ బాంబ్ వంటి ఆధారాలు బయటపెడతానని అన్నారు. తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్సిఎ÷–లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గడ్డిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు– దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడు తున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు–కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

# మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ఫ్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్దం చేస్తున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**పదిమంది మావోల మృతి**

**ఖమ్మం,సెప్టెంబర్ 11 :** ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు– చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ– సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ– సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు– పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ–ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

# గొర్రెల స్కామ్ కేసులో ఈడీ దూకుడు

**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ. 2కోట్లు– మేర మోసం చేసినట్టు ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు– ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు– ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు– రికార్డులు తయారుచేశారని.. కోట్లు కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు– చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు– ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు–, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

# రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

మొదటి పేజీ తరువాయి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్అండ్‌బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు– చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు– చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు– రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్లు విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు– చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ– ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్– కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు– గద్వాల–డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు– వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ– అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన సిఎం**

**సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్,సెప్టెంబర్11 :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు– రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తూ.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు– కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు– ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడువు

**కేసులో ముగిసిన విచారణ.. తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయంలోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు– సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు– ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమెటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరపు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ– ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# హైదర్‌గూడ్ ఈఎఫ్ గార్డెన్ స్వాధీనం



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** హైదర్‌గూడ అపోలో ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఈఎఫ్ గార్డెన్‌ను హిమాయత్‌నగర్ ఎమ్మార్వో సీజ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నడుపుతున్నట్లు గతంలో కేసు నమోదైంది. గత కొంతకాలంగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇటీవల అది ప్రభుత్వానిదేనని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు పోలీసు సెక్యూరిటీ– నడుమ రెవెన్యూ అధికారులు ఫంక్షన్ హాల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, ప్రభుత్వ అధికారులతో మజ్లీస్ నేతలు వాగ్వాదానికి దిగారు.

# సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీకి దిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్‌ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల ప్రక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌దారు వికాస్ త్రిపాఠి తరపున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్‌పై వాదన వినిపించారు. ముందుగా పౌరసత్వ పరిమితిని పూర్తి చేయాలని, తర్వాత వారు ఆ ప్రాంత నివాసి అవుతారని పేర్కొన్నారు. 1980లో రేషన్ కార్డు లేదా పాస్‌పోర్ట్ నివాస పత్రంగా ఉండిఉంటుందని అన్నారు. ఆమె భారతీయ పౌరురాలైతే.. 1982లో ఆమె పేరును ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. అప్పుడు ఎన్నికల సంఘం రెండు పేర్లను తొలగించిందని, ఒకటి విమాన ప్రమాదంలో మరణించిన తర్వాత సంజరుగాంధీది, మరొకటి సోనియాగాంధీని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం తప్పును గుర్తించిందని, ఓటర్ల జాబితా నుండి ఆమె పేరును తొలగించాలని ప్రయత్నించిందని నారంగ్ అన్నారు. 1980 సెప్టెంబర్ 4న న్యూఢిల్లీ నియోజకవర్గం ఓటరు జాబితాలో ఆమె చేర్చారని, అనంతరం 1982లో తొలగించారని అన్నారు. భారత పౌరసత్వం పొందిన తర్వాత 1983లో తిరిగి నమోదు చేయబడిందని అన్నారు. 1983లో సోనియాగాంధీ భారత పౌరసత్వం పొందారనే ఆరోపణపై దర్యాప్తు కోసం పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బిఎన్ఎస్ సెక్షన్ 175(4) కింద ఈపిటిషన్ దాఖలు చేయబడింది.

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు–, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు–న్నట్లు– వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

- జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్
- బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు-బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీలను నడుపుతూ భావితరాలను అంధకారం లోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

### రజాకర్ సినిమాలో ఉన్నది ఉన్నట్లు చూపారు

నిజాం పాలనలో జరిగిన అత్యాచారాలు, అరాచకాలను తెలియజేసేలా, ఆర్యసమాజ్ వంటి సంస్థలు రజాకర్లకు వ్యతిరేకంగా చేపట్టిన పోరాటాన్ని రజాకర్ సినిమాలో స్పష్టంగా చూపించారని రామచంద్రావు అన్నారు. రజాకర్ చిత్ర నిర్మాత గూడూరు నారాయణ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ లాబ్స్‌లో 'రజాకర్' సినిమా వీక్షించిన అనంతరం మాట్లాడారు. ఈ చిత్రాన్ని కమర్షియల్ ఎలమెంట్స్ లేకుండా, నిజాం పాలనలో రజాకార్లు ప్రజలపై చేసిన దాడులు, అరాచకాల గురించి వాస్తవంగా చూపిస్తూ చరిత్రను కళ్ల ముందు ఉంచారని అభినందించారు. భావితరాలకు చరిత్రను తెలియజేయడం ముఖ్య లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసం ఎందరో ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ



హైదరాబాద్, సెప్టెంబర్ 11: విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులోఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 వ తేదీన అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఇదే రోజు 1730 వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయి తెగకు చెందిన 360 మంది కేజ్రి చెట్లు- రక్షించుటకు తమ ప్రాణ త్యాగం చేసారని మంత్రి తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధినిర్వహణలో వన సంపద సంరక్షణ కొరకు జీవితములను త్యాగము చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటు-న్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1984వ సంవత్సరము నుండి ఇప్పటివరకు 22మంది అటవీ సిబ్బంది ధైర్య సాహసాలతో అంకిత భావంతో పనిచేసి అటవీ నేరములకు పాల్పడిన నేరస్తులను పట్టు-కొనుటలో, అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించినారని ఈ సందర్భంగా వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు.అదేవిదంగా అడవులు మరియు వన్య ప్రాణులను రక్షించటంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధికారులు తమ శాయశక్తుల కృషి చేసి అటవీ రక్షణలో భాగంగా 2014 నుండి 2025 జూలై మాసం వరకు టేకు అలాగే మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను అలాగే 10375 అటవీ భూ ఆక్రమణ కేసులను కూడా పెద్దసంఖ్యలో నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 2025 సంవత్సరంలో రూ. 149.66 కోట్ల కలపకు గాను 96813 కేసులు నమోదు చేసి రూ.లు 51.50 కోట్ల జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 18002 వాహనములను కూడా స్వాధీన పరచుకోవడం జరిగిందని అన్నారు. నేరస్తులు తెలియని కేసులు 29858 నమోదు చేసి రూ. లు 67.13 కోట్ల విలువ కలిగిన టేకు మరియు మారు జాతి కలపను స్వాధీనపర్చుకొని జప్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిదంగా అమూల్యమైన అటవీ సంపదను పరిరక్షించడానికి ప్రజల భాగస్వామ్యముతో ఎన్నో పథకాలను మరియు చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 174 బేస్ క్యాంపులు, 62 చెక్ పోస్టులను ఏర్పాటు- చేయడము జరిగినదని పేర్కొన్నారు. అటవీ అమరవీరుల దినోత్సవం' సందర్భంగా అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలుపుతూ మృతుల కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరచి అమరుల స్తూపం వద్ద ఈ సందర్భంగా అమూల్యమైన నివాళులు అర్పించారు. అంతకుముందు అమరుల స్తూపం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని ఉన్నతాధికారులతో కలిసి మంత్రి స్వీకరించారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీమ్ అహ్మద్, పిసిసిఎఫ్ హెడ్ సువర్ణ, పిసిసిఎఫ్ వైల్డ్ లైఫ్ ఏలు సింగ్ మేరు, సి సి ఎఫ్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ విభాగాల అధికారులు, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఫారెస్ట్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పట్టణంలో మ-రోమారు వర్ష భీభత్సం


### భారీ వర్షంతో నీట మునిగిన పట్టణం

**మెదక్, సెప్టెంబర్ 11: మెదక్** పట్టణంలో గురువారం ఉదయం వర్షం దంచికొట్టింది. పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మరోమారు ఉదయం వాన దంచి కొట్టడంతో వాగులు ఉధృతంగా ప్రవహించాయి.ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన భారీ వర్షాలు మెదక్ జిల్లాకు అపార నష్టాన్ని కలిగించిన సంగతి తెలిసిందే. చెరువులకు గండ్లు పడడంతో వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వరద ఉధృతికి ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. అనేక రూట్లలో రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ అస్తవ్యస్తమయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్నాయి. సబ్ స్టేషన్లు డ్యామేజీ అయ్యాయి. మైనర్ ఇరిగేషన్ చెరువుల కట్టలకు, కాల్వలకు గండ్లు పడ్డాయి. వందల సంఖ్యలో ఇండ్లు పాక్షికంగా కూలిపోయాయి. కోట్లాది రూపాయల నష్టం వాటిల్లింది. ఆగస్ట్ 27 నుంచి 29 దాకా కురిసిన వర్షాలకు మంజీరా నది, హల్దీ, పుష్పాల, పసుపులేరు, గుండు, నక్క వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వరద ప్రభావంతో ఆయా మండలాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. మెదక్, సిద్దిపేట, రామాయంపేట, తూప్రాన్ పట్టణాల్లో అనేక కాలనీలు, సంగారెడ్డి జిల్లాలో లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి.



# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

### విజయవాడ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** నగరం లోని పలు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం కుండపోత వర్షం కురి సింది. ఆకాశానికి చిల్లుపడిందా అ న్నట్లుగా.. నిమిషాల వ్యవధిలోనే రో డ్లన్నీ జలమయమయ్యాయి. వాహ నదారులు తీవ్ర ఇబ్బందులకు గుర య్యారు. రహదారులపై మోకాళ్ల లో తు నీరు చేరడంతో ట్రాఫిక్ ఎక్కడిక క్కడ నిలిచిపోయింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపుర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీ-పరిసర ప్రాంతాల్లో గంటన్నరపాటు కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షానికి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. యాకుత్‌పురాలో ఓ చిన్నారికి త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఆరేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడింది. బాలిక వెనుక వస్తున్న ఓ మహిళ గమనించారు. చిన్నారిని బయటకు తీశారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. మ-రోవైపు మెదక్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లా కేంద్రంలో మూడున్నరగంటల వ్యవధిలోనే 13 సెం.మీ వర్షపాతం నమోదైంది. రాజీపల్లిలో 9.2 సెం.మీ, పాతూర్‌లో 8 సెం.మీ మేర వర్షం కురిసింది. మెదక్ పట్టణంలోని రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. మెదక్ పట్టణంలోని గాంధీనగర్ కాలనీని వరద ముంచెత్తింది. వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. మెదక్-హైదరాబాద్ హైవేపై భారీగా వరద నీరు చేరడంతో అధికారులు జేసీబీతో డివైడర్‌ను తొలగించారు.



# గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

### రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు ● ట్వీట్ చేసిన కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్ధానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# గ్రూప్-1పై అప్పీల్ చేయనున్న టీజీపీఎస్సీ




**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** గ్రూప్-1 పరీక్షపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు తీర్పుపై అప్పీల్‌కు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయనున్నట్లు- తెలుస్తోంది. వారం రోజుల్లో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. రీవాల్యుయేషన్ చేస్తే టెక్నికల్ సమస్యలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సింగల్ బెంచ్ తీర్పు కాపీపై లీగల్ టీ-మ్ గ్రౌండ్స్ ప్రిపేర్ చేస్తోంది. గ్రూప్-1 నియామకాల్లో లోపాలు లేవని వాదించడానికి సిద్ధం అయ్యింది.

# ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థి మృతి

### యాజమాన్యమే కారణమంటూ తల్లిదండ్రుల ఆందోళన



**హనుమకొండ, సెప్టెంబర్ 11:** హనుమకొండ నయీమ్‌నగర్‌లోని తేజస్వి హైస్కూల్‌లో పదోతరగతి చదువుతున్న పోలేపల్లి జయంతి వర్ధన్ (15) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అకస్మాత్తుగా విద్యార్థి ముక్కు, చెవి నుంచి రక్తం రావడంతో గుర్తించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే, విద్యార్థి మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయినట్లు- వైద్యులు తెలిపారు. తమ కుమారుడి మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమని కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో పాఠశాల ముందు పలువురు ఆందోళనకు దిగారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హనుమకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆస్తికోసం తల్లిని కడతేర్చిన కూతురు

### జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో ఘటన




**జనగామ, సెప్టెంబర్ 11:** ఆస్తి కోసం కన్నతల్లిని కసాయి కూతురు చంపింది. ఈ సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దతండాకు చెందిన లక్ష్మి అనే మహిళకు సంగీత అనే కూతురు ఉంది. ఐదేళ్ల క్రితం వీరయ్య అనే యువకుడితో తన కూతురు పెళ్లి చేసింది. వివాహ సమయంలో కట్నం కింద లక్ష్మి తన ఎకరం భూమిలో 20 గుంటలు అమ్మి, ఆ డబ్బుతో 9 తులాల బంగారం చేయించి కూతురుకి కట్నం కింద అప్పజెప్పింది. అయితే మిగిలిన భూమి, డబ్బు కూడా తనకు ఇవ్వాలని సంగీత తన తల్లిని పలుమార్లు వేధించింది. భూమి ఇవ్వనని లక్ష్మి నిరాకరించడంతో సంగీత తన భర్తతో కలిసి తల్లిని చంపేందుకు ప్లాన్ వేసింది. లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో భర్తతో కలిసి ఆమె గొంతు నులిమి చంపింది. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంపాదకీయం



# ఎదురుదాడి రాజకీయాల్లో ఆరితేరిన ఘనులు!

రెండు తెలుగు రాష్ట్రాల్లో విపక్ష రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే అసహ్యం కలగక మానదు. తప్పులెన్నువారు తమ తప్పులు ఎరగరనే సామెత వీరికి సరిపోతుంది. ఐదేళ్ల పాటు జగన్, పదేళ్ల పాటుకెసిఆర్ కుఉంబం దోచుకుంది. నిజానికి విభజన వీరిద్దరి కోసమే జరిగిందా అన్నట్లుగా పరిస్థితి వచ్చింది. ఈ రెండు కుటుంబాలు, వీరిని నమ్ముకున్ కొందరు బాగు పడ్డారు.కానీ రెండు రెండు రాష్ట్రాలు దివాళా తీసాయి. వీరు గతంలో ఎలా పాలించారో ఇప్పటికే ప్రజలకు అర్థం అయ్యింది. అప్పులు చేసి, రాజభోగం అనుభవించి, రాష్ట్రాలను దివాళా తీయించారు. భూములను ఆక్రమించి, వరదలకు కారణమయ్యారు. బలవంతంగా భూములను లాక్కున్నారు. ఒక్కో పథకంలో కోట్ల రూపాయలను దోచుకున్నారు. వీటిపై చర్యలు లేవు. నిలదీసే వారు లేరు. మళ్లీ అధికారం తమదే అని ఎదురుచూస్తు న్నారు. ఓ మూడేళ్లు ఓపిక పడితే మళ్లీ మనదే సామ్రాజ్యం అన్న ధీమాలో ఉన్నారు. అప్పటి వరకు తమ అవినతి బయటపడకుండా ఇప్పుడున్న ప్రభుత్వాలపై ఎదురుదాడి చేసి, ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమిటి..అనేక అవలక్షణాలు కనిపిస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్ పాలనలు ఒకే తరహాలు నియంతల్లాగా సాగాయి. ప్రజలను పురుగుల్లాగా చూశారు. ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రాలేదు. ఇప్పటికీ ప్యాలెస్‌లు వీడి ప్రజల్లోకి రావడం లేదు. మరో మూడేళ్లు ఆగితే ..ప్రజలే మళ్లీ దిక్కులేక ఓట్లేస్తారన్న ధీమాలో ఉన్నారు. అందుకు ఇప్పుడున్న ప్రభుత్వాలపై బురదజల్లే పని ఉధృతంగా సాగించాలన్న ధోరణిని కొనసాగిస్తున్నారు. అందుకే ఇప్పుడు బురద రాజకీయాల్లో అటు వైకాపా, ఇక్కడ బిఆర్ఎస్ ఆరితేరింది. బురదలో ప్రజలను ఆదుకోవాలన్న సోయి లేకుండా చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు కాక మరోటి కాదు. తమకు తప్ప ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే అర్హత మరెవరికీ లేదన్న భావనలో అటు జగన్, ఇటు కెసిఆర్ ఉన్నారు. తామే మంచి పాలకులమని, ఇప్పుడున్న ప్రభుత్వాలదే బాధ్యతని గగ్గోలు పెడుతున్నారు. ప్రజలంతా ఇప్పుడు మళ్లీ కెసిఆర్ రావాలని, జగన్ కావాలని గగ్గోలు పెడుతున్నారని బాకా పత్రికల్లో రాసుకుంటున్నారు. ఇలా వారికి వారే నమ్ముతున్న ఈ ఇద్దరు నేతలు ప్రజలను కూడా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరు నేతలు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి జరుగుతున్నట్టుగానూ, ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నట్లు గానూ ప్రచారం చేసుకున్నారు. బాకా పత్రికలు ఆహో ఓహో అన్నట్లు రాస్తూ వచ్చాయి. అలాంటి రాష్ట్రాల్లో ఇప్పుడు అంతా అధ్వాన్నంగా అయినట్టుగా కనిపిస్తోందని కూడా ప్రచారం చేసుకుంటున్నారు. వారి మీడియా ప్రచారం చేసే కథనాలను అనుచరగణం ప్రచారంలో ముందుకు తీసుకుని పోతోంది. సోషల్ మీడియాలో హద్దూపద్దూ లేకుండా విమర్శలు చేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రాజకీయాలు ఇవే. తెలంగాణలో ఇద్దరు కెసిఆర్ కుటుంబ సభ్యులు రోజూ దజన్ల కొద్దీ ఆరోపణలు చేస్తున్నారు. ఏదైనా మంచి జరిగిందని చెప్పరు. హైడ్రా మంచిని చెప్పరు. మూసీ ప్రక్షాళన తప్పంటారు. ఎరువులు కేంద్రం పంపకుండా ఉంటే అదీ ఇక్కడి ప్రభుత్వాల తప్పంటారు. ఇలాంటి సుద్దపూసలు ప్రజల గురించి కన్నీరు కారుస్తున్నారు. ఇక ఎపిలో కూడా సిఎం చంద్రబాబుకు పనీపాటా లేదన్నట్టుగా ప్రజల్లో తిరుగుతున్నాడని జగన్ భావిస్తున్నారు. పరిపాలన చేయడం తనకు తప్ప మరెవరికీ చేతకాదని జగన్ నమ్ముతున్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు కూడా అలాగే అంటున్నారు. కెసిఆర్ తరఫున కెటిఆర్, హరీష్ రోజూ గొంతు చించుకుంటున్నారు. జగన్‌కు మాత్రం ఆయనే గొంతు చించుకోవాల్సి వస్తోంది. అడపాదడపా ఆయన అనుంగు సహచరులు సజ్జల, అంబటి, పేర్ని నానివంటి వారు గళమెత్తున్నారు. గత తమ పాలనలో జరిగిన అక్రమాలు ప్రజలకు కొనే తెలుసు. ఎన్ని జరిగాయో ఎలా దోచుకున్నారో వారికే బాగా తెలుసు. ఈ నేపథ్యంలో అత్యపరిశీలన చేసుకోవాల్సిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఆత్మవంచన చేసుకుంటున్నారు. వరదలొస్తే రాజధాని అమరావతి మునిగి పోతుందని అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన ప్రచారం నిజమని మళ్లీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాజధాని మునిగిపోయి ఉంటే బాగుండన్న భావనలో ఉన్నారు. నిత్యం తాము చెప్పే అబద్దాలను కొందరైనా నమ్మకపోతారా అన్నది ఈ రెండు పార్టీల నేతల భావనగా ఉంది. అందుకే రెండు రాష్ట్రాల్లో ఒకే తరహా ప్రచారం సాగుతోంది. అధికారంలో ఉన్నప్పుడు కూడా వీరి పాలన ఒకే తరహాలో అంటే నిరంకుశం గా సాగింది. తాము దివి నుంచి దిగివచ్చిన నేతలుగా ప్రచారం చేసుకున్న తెలుగు వల్లభులు ఇప్పుడు అదే కోమాలో ఉంటున్నారు. గతంలో అలా నమ్మడం వల్లనే ప్రజలు ఆ ఇద్దరు నేతలకు అధికారం కట్టబెట్టారు. అందుకే ఇప్పుడు కూడా అబద్దాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మించవచ్చని చూస్తున్నారు. అందుకే అబద్దాలకు పదును పెడుతున్నారు. రోజూ అబద్దాల ప్రచారంలో పోటీ పడుతున్నారు. తెలంగాణలో అయితే గత పాపాలపై ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం చెప్పడం లేదు. కాళేశ్వరంపై సమాధానం లేదు. ఈ కార్ రేసింగ్ పైనా నోరెత్తరు. లొట్టపీసు కేసంటారు. రేవంత్ పాలన అధ్వాన్నమని ప్రచారం చేస్తే కొందరైనా నమ్ముతారని, తమ పార్టీ వారు నమ్మి జారుకోకుండా ఉంటారని బిఆర్ఎస్ నేతల ఆరాటం. అందుకే ఈ బరితెగింపు రాజకీయాలు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, చెరువుల ఆక్రమణలు, బలవంతంగా భూములు లాక్కోవడం, అప్పులు చేయడం వంటి వాటిపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడడం లేదు. పార్టీ ఫిరాయింపులపైనా సుద్దులు మాట్లాడుతున్నారు. తెలంగాణకు తామే పేటెంట్ అన్నట్లుగా వారిద్దరి వ్యవహార శైలి ఉంది. ప్రజలు మంచీచెడు తెలుసుకోవాలి. కాంగ్రెస్ చేస్తున్న తప్పులను కూడా సమర్థించరాదు. వారు తప్పుచేస్తే నిలదీయాలి. చంద్రబాబు తప్పు చేసినా నిలదీయాలి. పాలకులను ఎప్పటికప్పుడు నిలదీయగలిగితనే ప్రజాస్వామ్యం బలంగా ఉంటుంది.

# రేపు ప్రధాని మోడీ మణిపూర్ పర్యటన

- అక్కడి ప్రజల్లో సర్వత్రా ఆసక్తి
- ఎలాంటి హామీలు ఇస్తారన్న ఉత్కంఠ
- విపక్షాల విమర్శల వేళ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 13న(శనివారం) కల్లోలిత మణిపూర్‌ను సందర్శించనున్నారు. విదేశాలకు వెళుతున్న మోడీ మణిపూర్ మాత్రం వెళ్లడం లేదని విపక్షాలు విమర్శలు చేస్తున్న వేళ ఆయన మణిపూర్ పర్యటనకు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి స్వాంతన కలిగించే అవకాశం ఉంది. బ్రిటిష్ వలసపాలకులు మణిపూర్‌ను కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాలుగా విభజించి ఆ రెండిటిని వేర్వేరు పరిపాలనా వ్యవస్థల కింద ఉంచారు. ఈ వేర్పాటు కొండ ప్రాంతాలలో అధికంగా ఉండే కుకీజోలు, మైదాన ప్రాంతాలలో సంపూర్ణ ప్రాబల్యమున్న మెయితీల మధ్య వైమనస్యతను సృష్టించింది. అది క్రమంగా తీవ్రతను సంతరించుకుని ఇప్పటికీ వైషమ్యాలను రగుల్కొలుపుతోంది. కొండ ప్రాంతాలలో ఉండే కుకీజోలు, ఇంకా నాగాలు మొదలైన తెగలవారు రాష్ట్ర జనాభాలో 47 శాతంగా ఉన్నారు. అయితే వీరి అధీనంలో విస్తారమైన భూములు ఉన్నాయి. మైదాన ప్రాంతాలలో ఉండే మెయితీలు రాష్ట్ర జనాభాలో 53 శాతంగా ఉన్నారు వీరికి భూ వసతి తక్కువే అయిన ప్పటికీ మొదటి నుంచీ రాజకీయ అధికారం చెలాయిస్తున్న సామాజిక వర్గమిది. భూమి హక్కులతో పాటు రాజకీయ అధికారంలో అసమ ప్రాతినిధ్యం విషయమై ఇరువర్గాల మధ్య ఘర్షణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. స్వతంత్ర దేశంలో ప్రభుత్వాలు అనుసరించిన విధానాలతో ఆ ఘర్షణలు విషమించాయి. రాష్ట్ర రాజకీయాలపై పెత్తనం చెలాయిస్తున్న మెయితీలు తమకు షెడ్యూల్డ తెగ హోదా సాధించుకునేందుకు పూనుకున్నారు. తద్వారా కొండ ప్రాంతాలలోని భూములను తమ ఆర్థిక బలంతో కైవసం చేసుకోవచ్చునేది వారి ఆలోచన. మణిపూర్ హైకోర్టు 2023 ఏప్రిల్ 14న మెయితీలకు ఎస్టీ హోదా ఇవ్వాలని ఆనాడు అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వానికి సూచించింది. మెయితీలకు ఎస్టీ హోదా లభిస్తే కొండ ప్రాంతాల భూములు సమస్తమూ వారి అధీనమవుతాయని తమకు మనుగడే కష్టమవుతుందని కుకీలు ఆందోళనకు గురయ్యారు. తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు కుకీజోలు పోరాటపథం పట్టారు. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ పూర్తిగా మెయితీ పక్షపాతం వహించారు. కుకీజోల అలజడిని నిర్లక్ష్యం చేశారు. పైగా వారిని నార్కో టెర్రరిస్ట్‌లు అని నిందించారు. దీంతో కుకీజోలు మే 3న ఒక బృహత్ నిరసన ప్రదర్శనకు ఉద్యుక్తులయ్యారు. మెయితీలు ప్రతిదాడులకు పూనుకున్నారు. హింస ప్రజ్వరిల్లింది. అది దావానలంలా రాష్ట్రమంతటా వ్యాపించింది. వందల మంది బలయ్యారు. వేలాది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రెండేళ్లు దాటినా ఆ హింసాగ్నులు ఇంకా పూర్తిగా ఆరనేలేదు. మెయితీలు, కుకీజోలను దహించివేస్తున్న పరస్పర విద్వేషాగ్నులు మణిపురి సమాజాన్ని సైనికీకరణ చేశాయి. సంక్షోభానికి కారకుడైన ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చివరకు పరిస్థితులు పూర్తిగా దిగజారిపోయిన తరువాత రాజీనామా చేశారు. ఆయన స్థానంలో ఎవరిని నియమించాలో తేల్చుకోలేకపోయిన మోదీ సర్కార్ రాష్ట్రపతి పాలనను విధించింది. అయినా పరిస్థితులు యథాతథంగా కొనసాగుతున్నాయి.మెయితీలతో తమ సహజీవనం అసాధ్యమని, తమ ప్రాంతాలకు శాసన నిర్మాణ అధికారాలతో కేంద్ర పాలిత ప్రాంత హోదా నివ్వాలని కుకీజోలు డిమాండ్ చేస్తున్నారు. మెయితీలు, కుకీజోల మధ్య హింసాత్మక ఘర్షణలను నివారించేందుకు ఇరువర్గాల ప్రాంతాల మధ్య తటస్థ మండలాల నేర్పాటు చేసి వాటిని కేంద్ర భద్రతా బలగాల కాపలాలో ఉంచారు. దీనివల్ల మణిపూర్‌లో ప్రజల, సరుకుల రవాణా నిర్నిరోధంగా సాగడం అసాధ్యమైపోయింది. మణిపూర్‌లో పరిస్థితులు మెరుగుపడాలంటే కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రజాస్వామ్య పాలనను పునరుద్ధరించాలి. ఇది జరగాలంటే బీజేపీతో సహా అన్ని రాజకీయ పక్షాలు విశాల దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవల్సి ఉంది. ఇలా అతలాకుతలమైన ఈశాన్య భారత రాష్ట్రం శాతి సాధించాలి. ప్రధాని మోదీ పర్యటనతో మార్పు వస్తుందా అన్నది చూడాలి. అక్కడి ప్రజలకు ఎలాంటి హామిాలు ఇస్తారన్నది కూడా ముఖ్యం. అన్నింటికి మించి ప్రజల్లో నమ్మకాన్ని కలిగించాల్సి ఉంది.

## హమాస్ నేతలు లక్ష్యంగా
# ఖతార్‌పై దాడులు
### దాడులను సమర్థించుకున్న నెతన్యాహు



**టెల్ అవీవ్, సెప్టెంబర్ 11:** హమాస్ కీలక నేతలే లక్ష్యంగా ఖతార్ రాజధాని దోహాపై ఇజ్రాయెల్ చేసిన దాడులను పలు దేశాలు ఖండించాయి. అయితే, ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. గురువారం ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావిం చారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడుల తర్వాత వాటికి కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా చెప్పింది. దీనిపై ఐక్యరాజ్యసమితిలో తీర్మానం కూడా చేసింది. ఇప్పుడు మేము అదే చేశాం' అని నెతన్యాహు పేర్కొన్నారు. ఈసందర్భంగా అఫ్గానిస్థాన్‌లో అల్‌-ఖైదా ఉగ్రవాదులను వెంటాడి, అనంతరం పాకిస్థాన్‌లో ఉన్న కరుడుగట్టిన ఉగ్రవాది, అల్‌ఖైదా నేత ఒసామా బిన్‌లాడెన్ ను అమెరికా బలగాలు చంపేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తమ చర్యలను ఖండిస్తున్న పలు దేశాలను నెతన్యాహు తప్పుబట్టారు. ఆత్మరక్షణ కోసం, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఇందుకు తమను ప్రశంసించాల్సింది పోయి.. తప్పుబడుతున్నారంటూ అసహనం వ్యక్తంచేశారు. మరోవైపు.. ఖతార్ పై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. హమాస్ కు ఆ దేశం సురక్షితమైన స్వర్గధామంగా మారిందన్నారు. ఉగ్రవాదులకు నిధులు సమకూరుస్తోందన్నారు. ఖతార్‌తో సహా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలను ఈసందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాంటివారిని బహిష్కరించాలని, లేదంటే చట్టం ముందు నిలబెట్టాలన్నారు. అలా చేయకపోతే.. ఇజ్రాయెల్ చర్యలకు దిగుతుందన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ- అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి.

## నేపాల్ ఆందోళనలతో
# ఖైదీల పరార్
### పారిపోతున్న ఖైదీలపై ఆర్మీ కాల్పులు



**ఖాట్మండ్, సెప్టెంబర్ 11:** నేపాల్ లో జెన్‌-జెడ్ ఉద్యమకారులు చేపట్టిన ఆందోళనలను ఆసరాగా తీసుకొని జైళ్ల నుంచి ఖైదీలు పరారవుతున్న క్రమంలో రామెచాప్ జైలు నుంచి పారిపోతున్న కొందరు ఖైదీలపై ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయి. దీంతో దేశంలో మ-రోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం జైలు గేటు- తాళాలను విరగ్గొట్టి ఖైదీలు పారిపోయేందుకు ప్రయత్నించారని చీఫ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ శ్యామ్‌కృష్ణ థామా పేర్కొన్నారు. వారిని అడ్డగించేందుకు ఆర్మీ బలగాలు కాల్పులు జరిపాయని అన్నారు. ఈ కాల్పుల్లో డజను మందికి పైగా ఖైదీలు గాయపడ్డారని వెల్లడించారు. వారికి వైద్యచికిత్స అందిస్తున్నట్లు- వివరించారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు. అయితే, కాఠ్‌మాండూ, పోఖరా, లలిత్‌పుర్‌లోని జైళ్ల నుంచి ఇప్పటికే వందలాది మంది ఖైదీలు తప్పించుకున్నట్లు- స్థానిక మీడియా పేర్కొంది. మొత్తం 7,000 మంది ఖైదీలు పరారైనట్లు- తెలుస్తోంది. ఇక, జైలు నుంచి పారిపోయి వస్తున్న నేపాలీ ఖైదీలను భారత సాయుధ పోలీసుదళం సశస్త్ర సీమా బల్ పట్టుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్ సమీపంలో 22 మంది నేపాలీ ఖైదీలను అడ్డుకున్నట్లు- ఎస్ఎస్‌బీ అధికారులు తెలిపారు. నేపాల్‌లో ఆందోళనల నేపథ్యంలో సరిహద్దుల్లో ఎస్ఎస్‌బీనే భద్రతను పర్యవేక్షిస్తుంది. దేశంలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు-కు సన్నాహాలు జరుగుతున్నాయని కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షా విజ్ఞప్తి చేశారు. గురువారం నిరసనకారులను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాజిక మాధ్యమాలపై నిషేధంతో ప్రారంభమైన జెన్‌-జెడ్ ఉద్యమం.. అవినీతి వ్యతిరేక ఉద్యమంగా మారి హింసాత్మక ఘటనలకు దారితీసింది. కాఠ్‌మాండూతో సహా పలు నగరాల్లో పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో ఆర్మీ కర్ఫ్యూ విధించింది. ఈ ఆందోళనల్లో ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోగా.. 600 మందికి పైగా గాయపడ్డారు.

# ట్రంప్ చెలగాటం.. భారత్‌కు ఇరకాటం

**వాషింగ్టన్, సెప్టెంబర్ 11 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హఠాత్తుగా భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం , తరవాత స్నేహం కోసం అర్రులు చాచడం చూస్తుంటే ఇదంతా ఓ వ్యూహం ప్రకారమే చేస్తున్నారని తెలుసుకోవచ్చు. బెదిరించి గుప్పిట్లో పెట్టుకోవడం లేదా మరేదో కారణంగా చూడాలి. ఒక దశలో ఆయన ఐరోపా సమాఖ్యకు కూడా భారత్‌పై 100శాతం పన్నులు విధించాలని డిమాండ్ చేశారు. మాస్కోను శిక్షించాలంటే ఇలా చేయాలంటూ ఓ వింత వాదన వినిపించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ తన మిత్రుడని.. భారత్‌తో ఓ ఒప్పందం కుదురుతుందని మళ్లీ స్వరం మార్చారు. గతంలో అమెరికా ఇటువంటి వైఖరిని అనుసరించడాన్ని భారత్ చూసింది. భారత్ విషయంలో తియ్యటి కబుర్లు చెబుతూనే.. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పుతున్నారు. ఇదంతా ఆపరేషన్ సిందూర్ తరవాత గమనించవచ్చు. మరో రకంగా చెప్పాలంటే ప్రపంచాన్ని గుప్పిట పెట్టుకునే క్రమంలో చేస్తున్న విన్యాసంగా చూడాలి. ఎందుకంటే ట్రంప్‌మాటలు నిజమే అని నమ్మడం ప్రమాదకరమని విదేశీ నిపుణులు సయితం అభిప్రాయపడ్డారు. సరళంగా జరుగుతున్న భారత్‌-అమెరికా వాణిజ్య చర్చలు ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనల కారణంగా సంక్లిష్టంగా మార్చారు. ఐరోపా సమాఖ్యను ఉసిగొల్పడం, భారత్‌తో చర్చలు జరుపుతానని చెప్పడం, టారిఫ్‌లను 50శాతానికి

### అమెరికాతో జాగ్రత్తగా ఉండడమే మేలు




పెంచడం దీనికి బలమైన ఉదాహరణలు అన్నారు. భారత్‌ను యూరోపియన్ యూనియన్ వ్యతిరేక ట్రాప్‌లోకి నెట్టాలని ప్రయత్నిస్తున్నారు. అంటే అధికార బలంతో పరస్పర అంగీకారంతో ఒప్పందాలు చేసుకొనేలా ఒత్తిడి పెంచడం కావచ్చు. నిజంగానే ఇలాంటి ఒప్పందాలు చేసుకొంటే భారత్‌కు ఎటువంటి ప్రయోజనం ఉండదని నిపుణులు చెప్పారు. ట్రంప్ చేష్టలను తాత్కాలికంగా ఆపినా మన ఎగుమతిదారులకు కష్టాలు తప్పవు. భవిష్యత్తులో అమెరికా కుట్రలకు బలి కాకుండా ఉండలేమని కూడా గ్రహించాలి. ఇలాంటి డీల్స్‌ను తప్పించుకోవాలంటే అమెరికా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, ఔషధాలు, ఆటోమొబైల్ మార్కెట్లలో మన దేశ ఉత్పత్తులకు ఎంత అవకాశాలు దక్కుతున్నాయో అన్న అంశంపై భారత్ తొలుత స్పష్టత తెచ్చుకోవాలి. ఎందుకంటే టారిఫ్‌ల పెంపు ఇప్పటికే ఎగుమతులు, జీడీపీ అంచనాలపై ప్రభావం చూపించాయి. కచ్చితంగా చర్చలు జరిపే బృందం ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లను వెనక్కి తీసుకొనేటట్లు-, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలు, బలమైన మార్కెట్ అనుమతులు సాధించేందుకు ఒత్తిడి పెంచాల్సి ఉంటుంది. లేకపోతే మనకు అందే ప్రతి రాయితీని ట్రంప్ ఒక్క పోస్టుతో దూరం చేసే ప్రమాదం ఉంది. 2030 నాటికి ఇరుదేశాల వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు చేర్చేలా ప్రయత్నాలు చేయాలి. ఈక్రమంలో అమెరికా చేపట్టిన నాన్ టారిఫ్ చర్యలను కూడా పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. వీటిల్లో కస్టమ్స్ వాల్యుయేషన్ నిబంధనలు, దిగుమతి లైసెన్స్‌లు, వాణిజ్య సంబంధిత పెట్టుబడుల్లో సమస్యలు వంటివి పరిష్కరించుకోవాలి. ఈ ఒప్పందం భారత్ ఆర్థిక శక్తిసామర్థ్యాలు, లౌక్యానికి చిహ్నంగా ఉంటుంది. ట్రంప్‌నకు పట్టు విడుపులతో ఇతర దేశాలతో ఆటలాడటం సరదా కావచ్చు.. కానీ మనకు జీవన్మరణ సమస్యగా మారుతుందని చూడాలి.

# సీఎం అంటే.. కామన్ మ్యాన్



మొదటి పేజీ తరువాయి

అని సిఎం సూచించారు. సీఎం అంటే కామన్ మ్యాన్ అని నేను చెపుతున్నా... మీరూ అదే పాటించండి... ప్రజలకు అందుబాటులో ఉండండి.. నిత్యం వారితో మమేకం అవ్వండి... అన్నింటికీ రూల్స్ కాదు... మానవీయ కోణంలో పనిచేయండి. అప్పుడే మీకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది అని సిఎం అన్నారు. కలెక్టర్లుగా పోస్టింగులు ఇస్తున్న సందర్భంగా సిఎం మాట్లాడుతూ" నేను 1995లో మొదటిసారి సిఎం అయ్యాను. 30 ఏళ్లలో 15 ఏళ్లు సిఎంగా ఉన్నాను. ఎంతో మంది అధికారులను నియమించాను. చాలా మందితో పనిచేయించుకున్నాను. అయితే ఈ సారి కలెక్టర్లకు పోస్టింగ్ ల విషయంలో మరింత గట్టి కసరత్తు నిర్వహించాను. గతంలో ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. దీనికి కారణం ఉంది. అనేక సమస్యల మధ్య ఏడాది క్రితం మనం పాలన ప్రారంభించాం. ప్రజలు మాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. వాటిని తీర్చాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వీటిని మరింత వేగంగా ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే కలెక్టర్లే కీలకం. మీ పనితీరే ప్రభుత్వానికి విజయాలను తెచ్చి పెడుతుంది. 1995లో తొలి సారి సిఎంగా ఉన్నప్పుడు చాలా ధృడంగా, కఠినంగా ఉండేవాడిని. ఫైల్స్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలతో అధికారులను పరుగులు పెట్టించే వాడిని. పని విషయంలో ఎక్కడా రాజీ ఉండేది కాదు. ఆ పనితీరు అధికారులకు, ఉద్యోగులకు కొంత కష్టంగా అనిపించినా ప్రగతిలో మార్పు కనిపించింది. అభివృద్ధి వేగవంతం అయ్యింది. అదొక్కటే కాదు... ఎప్పుడు విపత్తు ఉన్నా అధికారులకంటే ముందు నేను వెళ్లే వాడిని... తుఫాన్లు, వరదలు, విపత్తులు వచ్చినప్పుడు ముందు నేనే వెళ్లే వాడిని. విశాఖలో హుద్ హుద్ సమయంలో ఫ్లైట్ కూడా వెళ్లని పరిస్థితుల్లో ముందు గా వెళ్లి 10 రోజులు అక్కడే ఉన్నాను. ఇలాంటి చర్యల వల్ల ప్రజలకు ఆందోళన పోతుంది. ప్రభుత్వం సాయం చేస్తుంది అనే నమ్మకం కలుగుతుంది. స్పందించే ప్రభుత్వం గా అంతా గుర్తిస్తారు. అధికారంలో రిస్క్ ఉంటుంది. లీడర్స్ అనే వాళ్లు రిస్క్ తీసుకోవాలి అప్పుడే ఫలితాలు వస్తాయి. ఫ్యాక్షన్, నక్సలిజం, మత ఘర్షణల విషయంలో సమర్థులైన అధికారులకు స్వేచ్ఛనిచ్చి పనిచేయించాను. దీంతో ఫలితాలు వచ్చాయి. అధికారుల సహకారం, సమన్వయం, మంచి టీంతోనే నేను ఫలితాలు సాధించాను" అని చంద్రబాబు నాయుడు అన్నారు. "కలెక్టర్ గా పనిచేయడం అంటే మీకు మంచి గుర్తింపు వస్తుంది. ప్రజల జీవితాల్లో మార్పులు తేవడానికి మంచి అవకాశం కలెక్టర్ ఉద్యోగం. మీరు క్షేత్ర స్థాయిలో పనిచేస్తే ప్రతిదానిలో మార్పు చూపించవచ్చు. సాంఘీక సంక్షేమ హాస్టల్ కు వెళ్లి వసతులు చూడండి. ప్రభుత్వ ఆస్తులు రక్షించడంలో మీరే కీలకం. నాడు హైదరాబాద్ లో ఒక అధికారి ఉండే వారు... ఆయనకు పూర్తి అధికారాలు ఇచ్చాను. దీంతో ల్యాండ్ మాఫియాకు చెక్ పెట్టారు. కబ్జాదారులపై ఉక్కుపాదం మోపారు. ఒక తాహసీల్దారు బదిలీ అయితే కొత్తగా వచ్చే వాళ్లు... ల్యాండ్ రికార్డులు అప్పగించడమే కాదు.. క్షేత్ర స్థాయికి వెళ్లి ప్రభుత్వ ఆస్తులు చూపించి వాటి రక్షణ అంశాలు వివరించి బాధ్యతలు అప్పగించే వారు. ఆ స్థాయిలో పనిచేశాం కాబట్టే నాడు ఫలితాలు చూపించాం. కలెక్టర్లుగా మీరు బాధ్యతగా, పారదర్శకంగా ఉంటే.. మీ కింది అధికారులు కూడా వాటిని పాటిస్తారు. మీరు వారిలో స్ఫూర్తి నింపాలి. జిల్లా కలెక్టర్ల ఎంపికలో నాకున్న అవకాశాల్లో మీరే బెస్ట్ ఆప్షన్స్ అని సెలక్ట్ చేశాను, మీరు బెస్ట్ ఫెర్మామెన్స్ చూపాలి. నాలుగో సారి ముఖ్యమంత్రిగా ఉన్న నా టీం మీరే. పనిచేస్తే ప్రోత్సహిస్తా... ఆశించిన ఫలితాలు రాకపోతే మాత్రం క్యారీ చెయ్యను. ఇదే సమయంలో నేను పొలిటికల్ గవర్నెన్స్ అని చెపుతున్నా. ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పిన దాంట్లో మంచి చెడు చూడండి.. ప్రజలకు ఉపయోగపడేది అయితే మానవీయ కోణంలో పనిచేయండి. నేను తప్పు చేయమని చెప్పను. పొలిటికల్ గవర్నెన్స్ అంటే తప్పు చేయమని కాదు. కలిసి పనిచేయమని. ప్రజా ప్రతినిధులకు ఇచ్చే గౌరవం వారికి ఇవ్వండి. పొలిటికల్ గవర్నెన్స్ చేసిన సమయంలో నేను ఓడిపోలేదు... ఎక్కువ బ్యూరో క్రటిక్ గవర్నెన్స్ చేసినప్పుడే రాజకీయంగా నష్టపోయాను" అని ముఖ్యమంత్రి అన్నారు. "మీ నిర్ణయాలు క్రియేటివ్ గా, ఇన్నోవేటివ్ గా ఉండాలి.. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి.. ప్రతి దానికీ డబ్బులు లేవు అని కూర్చుంటే పని అవ్వదు. నేను అన్ని రాష్ట్రాల కంటే ఏపీ నెంబర్ 1 గా ఉండాలి అని అందరితో పోటీ పడుతుంటా... మీరు కూడా అన్ని జిల్లాల కంటే ముందు ఉండాలని ఇతర జిల్లాలతో పోటీ పడాలి. ముందుండాలి అనే కసి, పట్టుదల మీకు కనిపించాలి. అసత్యాలు ప్రచారం చేసే మీడియా, సోషల్ మీడియా విషయంలో అప్రమత్తంగా ఉండాలి. ఫస్ట్ అవర్ లోనే మీరు రెస్పాండ్ అవ్వాలి. మనం చేసేది ప్రజల్లోకి వెళ్లాలి... లేకపోతే అసత్యాలే నిజం అని ప్రజలు నమ్మే అవకాశం ఉంది. కలెక్టర్ అనేది అధికారం కాదు. అహంకారం, ఈగోలు వద్దు... కామన్ మ్యాన్ గా ఉండాలి" అని సిఎం అన్నారు.

## నేపాల్ నుంచి విశాఖ చేరుకున్న ప్రత్యేక విమానం




**విశాఖపట్టణం :** మంత్రి నారా లోకేశ్ చొరవతో ఏపీ వాసులు నేపాల్ నుంచి విశాఖ చేరుకున్నారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానంలో 145 మంది ఖాట్మండ్ విమానాశ్రయం నుంచి విశాఖ చేరుకున్నారు. వీరిలో ఉత్తరాంధ్రకు చెందిన వారు 105 మంది కాగా, ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలకు చెందిన 40 మంది ఉన్నారు. అనంతరం ప్రత్యేక విమానం విశాఖ నుంచి రేణిగుంట బయల్దేరింది. కూటమి ప్రభుత్వం ఏపీ వాసులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేసింది. ప్రత్యేక బస్సులు, కార్లలో గమ్యస్థానాలకు చేర్చనున్నారు. విశాఖ విమానాశ్రయంలో ఏపీ వాసులకు.. ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, అతిథి గజపతిరావు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పలువురు అధికారులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావడంపై రెండు రోజులుగా ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మంత్రి లోకేశ్ పర్యవేక్షించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్ నుంచి సహచర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్‌తో కలిసి అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అందుకు తగిన ఏర్పాట్లు- చేయాలని లోకేశ్ ఆదేశించారు. ఏపీ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన ప్రత్యేక విమానం ఇప్పటికే కాఠ్‌మాండూ చేరుకుంది. ఆ విమానంలో అక్కడ చిక్కుకున్న వారు బయలుదేరారు. కూటమి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఆయా విమానాశ్రయాలకు వెళ్లి రాష్ట్ర వాసులకు స్వాగతం పలకాలని మంత్రి లోకేశ్ సూచించారు. విశాఖ, తిరుపతి చేరుకున్న యాత్రికులను వారి స్వస్థలాలకు చేర్చే బాధ్యతను కూటమి ఎమ్మెల్యేలకు అప్పగించారు. వాహనాలు, ఇతర సదు-పాయాలను సమకూర్చాలని మంత్రి ఆదేశించారు. ఇకపోతే నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలను రక్షించే పని విజయవంతంగా పూర్తయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వారిని.. వారి కుటుంబాలతో క్షేమంగా కలిపారని తెలిసి సంతోషంగా ఉందన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేశ్ నేతృత్వంలో మంత్రులు అనిత, దుర్గేష్‌లతో కూడిన బృందం ఆర్టీజీఎస్ కేంద్రంగా ఏపీ భవన్‌ను సమన్వయం చేస్తూ చేసిన కృషిని అభినందించారు. మన ప్రజలు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడటంలో వారి అవిశ్రాంత ప్రయత్నాలు, సత్వర స్పందన ప్రశంసనీయమన్నారు.

## ఏపీ లిక్కర్ స్కాంలో సిట్ ముమ్మర దర్యాప్తు

### జగన్ సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సోదాలు

**అమరావతి :** ఏపీ లిక్కర్ స్కాంలోసిట్ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సన్నిహితుడైన నర్రెడ్డి సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేపట్టారు. సునీల్ రెడ్డికి చెందిన పది కంపెనీల్లో సోదాలు జరుగుతున్నాయి. పది కంపెనీలకు గానూ ఐదు కార్యాలయాల్లో సిట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నంల్లోని ఐదు కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-3 -స్నేహ హౌస్, బంజారాహిల్స్ - రోడ్ నెంబర్ - 2- సాగర్ సొసైటీ-, కాటేదాన్ - రాజేందర్ నగర్, ఖైరతాబాద్ - కమలాపురి కాలనీ - ఫేజ్ వన్‌లో ఉన్న కార్యాలయాల్లో సోదాలు చేస్తున్నారు. వాల్తేర్ రోడ్ - వెస్ట్ వింగ్ - విశాఖపట్నంలో ఉన్న మరో కార్యాలయంలో సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ - విశాఖపట్నంల్లో ఏక కాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు సిట్ అధికారులు (÷ూఒ÷ు క్షౌ-ˆస శ). హైదరాబాద్‌లోని 8 కంపెనీలకు గానూ 4 కార్యాలయాలు, విశాఖపట్నంలోని రెండు కంపెనీల్లో ఒక కార్యాలయం ఏర్పాటు- చేసుకున్నారు సునీల్ రెడ్డి. ఆర్ ఆర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ స్మార్ట్ ఇన్‌ఫ్రా కాన్, గ్రీన్ -టె-క్ ఇంజనీరింగ్ సిస్టమ్స్, శేఖర్ ఫౌండేషన్, గ్రీన్ -టె-ల్ ఎంటర్ ప్రైజెస్, గ్రీన్ కార్ట్ మీడియా, వయోలేటా ఫర్నిచర్స్, గ్రీన్ స్మార్ట్, జెన్సీస్ పెట్రో కెమికల్స్ అండ్ లాజిస్టిక్స్, గ్రీన్ ఫ్యూయల్స్ గ్లోబల్ ట్రెండింగ్ కంపెనీలు నిర్వహిస్తున్నారు సునీల్ రెడ్డి. ప్రైవేట్ లిమి-టె-డ్, రర, ఫౌండేషన్ హోదాల్లో సునీల్ రెడ్డి కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. సునీల్ రెడ్డి కంపెనీల్లో సిట్ అధికారులు సోదాలు చేస్తుండటంతో కీలక ఆధారాలు లభ్యమయ్యే అవకాశాలు ఉన్నాయి.

## లిక్కర్ స్కామ్‌లో జగన్ 3వేల కోట్ల దోపిడీ



**నెల్లూరు :** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో జగన్ అండ్ కో రూ.3 వేల కోట్లు- దోచుకున్నారని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ హయాంలో మద్య నిషేధం అని చెప్పి 30వేల మంది మహిళల తాళ్లు తెంచిన ఘనత వైసీపీదేనని ఆక్షేపించారు. గురువారం నెల్లూరులో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి టీడీపీని, తనను తిట్టందే తిన్నది అరగదని... తిన్నది అరగక ఆపరేషన్ చేయించుకున్నది కాకణినేనని ఎద్దేవా చేశారు. కాకాణి, రామిరెడ్డిపై ఎనిమిది కేసులు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక అర్హత కాకాణికి లేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో పేదలకు సంక్షేమం, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభను ప్రజలు విజయవంతం చేశారని చెప్పుకొచ్చారు. నెల్లూరులో సాగరమాల నేషనల్ హైవే రోడ్డు పనులు అద్భుతంగా జరుగుతున్నాయని వివరించారు. ఏఎంఆర్, మేకపాటి కుటుంబ సభ్యులు నిజాయితీగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. గ్రావెల్, ఇసుకకు వారు డబ్బులు కట్టి తోలుకుంటు-న్నారని స్పష్టం చేశారు. ఆ నిర్మాణ పనులను వైసీపీకి చెందిన వ్యక్తులే చేస్తున్నారని క్లారిటీ- ఇచ్చారు. కాకాణికి సిగ్గు, శరం లేదని విమర్శించారు. త్వరలో కాకణి చేసిన భూ దోపిడీని ఆధారాలతో సహ బయట పెడుతానని హెచ్చరించారు. కాకాణివి అన్ని నిరాధార ఆరోపణలే. ఆయన చేసిన అవినీతి, అన్యాయాల నుంచి తప్పించుకోలేడు. కాకాణికి అవినీతి, అక్రమాలు, దోపిడీలు చేసిన దాంట్లో పీహెచ్‌డీ చేసిన అనుభవం ఉంది. 204 రోజులు తప్పించుకొని తిరిగి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తిని జగన్ నెల్లూరు జిల్లా అధ్యక్షుడుగా చేశాడు. కాకణికి దోపిడీలో పీహెచ్‌డీ క్రింద డాక్టరేట్ ఇవ్వాలి. పుచ్చలపల్లి, నల్లపురెడ్డి, నేదు-రుమల్లి, బెజవాడ లాంటి వాళ్లు ఏలిన నెల్లూరు జిల్లాలో.. కాకాణి లాంటి వారిని జిల్లాలో చూడాల్సి వస్తోంది. మేము అధికారంలోకి వస్తే అని కాకాణి బెదిరిస్తున్నాడు.. మేము భయపడం. కోర్టు ఆర్డర్‌ను కాకణి లెక్క చెయడం లేదని.. ఆయన బెయిలును రద్దు చేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అక్టోబర్ 31 వరకు అవకాశం



మొదటి పేజీ తరువాయి

గురువారం పాత్రికేయుల సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నూతన సాంకేతికతతో క్యూర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులను కొన్ని చోట్ల 85 శాతం, మరికొన్ని చోట్ల 95 శాతం షెడ్యూల్ లో పేర్కొన్న ఆయా జిల్లాల్లో రేషన్ షాపులు వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల్లో అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వృద్ధులకు ఇళ్లకు వెళ్లి ఇస్తున్నామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్డ్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్ద, గ్రామ, వార్డు సచివాలయాల వద్ద పంపిణీ చేస్తున్నామన్నారు. రెండు విడతలుగా ప్రజలకు ఈకెవైసీ ఆధారంగా ఈ కార్డులు అందిస్తున్నామన్నారు. దేశంలోనే 96.5 శాతం ఈక్రైవైసి చేసిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. ఈనెల 15 నుంచి అన్ని జిల్లాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. స్మార్ట్ కార్డుల్లో కొన్ని చోట్ల తప్పులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చాయని, అయితే ఈకెవైసీ, ఆధార్ ఆధారంగా మేము కార్డులను ముద్రించామని, పేర్ల మార్పు, చిరునామాల మార్పులు చేసుకోకపోవడం వల్లే ఈ తప్పులు జరిగినట్లు సమాచారం ఉందన్నారు. పోర్టబులిటీ ఉన్నందున సరుకులు ఏ రేషన్ షాపు నుంచైనా తీసుకునే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇప్పుడు కార్డులు ప్రజలకు అందిస్తున్నారన్నారు. రేషన్ కార్డులో మార్పులు చేయాల్సి వస్తే.. సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. అక్టోబర్ 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. వచ్చే వారం నుంచి మన మిత్ర యాప్ లో కూడా కార్డులో మార్పులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రేషన్ షాపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనుకుంటే ఆయా షాపు వద్ద ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ను మీ ఫోన్ లో స్కాన్ చేసి, అక్కడ మీకు కలిగిన ఇబ్బందిని తెలియచేయవచ్చున్నారు. నవంబర్ 1 వ తేదీ నుంచి నామినల్ ఫీజు రూ. 35 చెల్లిస్తే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పోస్టల్ శాఖ ద్వారా రిజిస్టర్ పోస్టులోఇంటికి పంపిస్తున్నామన్నారు. అక్టోబర్ 31 వరకు మాత్రం ఉచితంగా నిర్ధేశించిన ప్రాంతాల్లో ఈ స్మార్ట్ కార్డులు అందిస్తామన్నారు. మూడు నెలలు వరుసగా రేషన్ తీసుకోకుంటే రేషన్ కార్డు రద్దు అవుతుందని కాని ఆ తర్వాత సచివాలయాలకు వెళ్లి సరైన సమాచారం ఇస్తే... మళ్లీ రేషన్ కార్డు యాక్టివేట్ అవుతుందన్నారు. 890 కార్డులు రద్దుకు సంబంధించి మాకు దరఖాస్తులు వచ్చాయని, స్థానిక తహశీల్దారు దీనిపై పరిశీలన చేసిన తర్వాత అర్హత ఉంటే మళ్లీ కార్డులు పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో 4.42 కోట్ల మందికి ప్రతి నెలా రేషన్ ను సరఫరా చేస్తున్నామన్నారు. ఉచిత గ్యాస్ మూడో విడతలో ఉన్నామన్నారు. 97.59 లక్షల మందికి తొలి విడతలో దీపం పథకం కింద గ్యాస్ సిలిండర్లు అందించామన్నారు. రైస్ కార్డు ఉన్న అందరినీ అనుసంధానం చేసి.. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో 5 కేజీల సిలిండర్ నుంచి 14.5 కేజీల సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మొదటి, రెండో విడతకు మనకు కొత్తగా రెండు లక్షల గ్యాస్ కనెక్షన్ లు పెరిగాయన్నారు. స్మార్ట్ కార్డులో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే వారి వివరాలు వస్తాయన్నారు. వైట్ కార్డు ఉన్న అందరికీ ప్రభుత్వం అమలు చేసే పథకాలు స్మార్ట్ రేషన్ కార్డుకు కూడా వర్తిస్తాయన్నారు. సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేసిన విధంగా పనిచేస్తున్నామన్నారు.

## యూరియా పంపిణీపై వైకాపా అసత్య ప్రచారం



మొదటి పేజీ తరువాయి

అన్నారు. తెదేపా కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా పంపిణీలో అవినీతి జరిగిందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. రూ.250 కోట్ల అవినీతి జరిగిందని అసత్యాలు చెబుతున్నారు. రూ.300 బస్తాను.. రూ.500కు విక్రయిస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా బస్తాపై అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. గుడిపల్లెలో యూరియా పంపిణీలో సమస్య ఉందని రాశారు. గుడిపల్లెకు వెళ్దాం.. రైతులనే అడుగుదాం. ప్రస్తుతం ఎక్కడా యూరియా పంపిణీలో సమస్య లేదని అచ్చెన్నాయుడు వివరించారు. ఇదిలావుంటే 'సూపర్ 6.. సూపర్ హిట్' సభకు ప్రజలు పెద్దఎత్తున మద్దతు పలికారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతపురం సభతో వైకాపా దుకాణం మూతపడినట్లే అని చెప్పారు. ప్రజల స్పందన చూసి జగన్‌కు అసహనం పెరిగిపోయిందని విమర్శించారు. ప్రజలు బుద్ధి చెప్పినా తన సైకోయిజం మారలేదని జగన్ నిరూపించారు. ఆయన మళ్లీ అధికారంలోకి రావడం కల్లే. యూరియా కొరతపై రైతు పోరు అంటూ వైకాపా హడావిడి చేసింది. ఆ పార్టీ ఐదేళ్ల పాలనలో ఒక్క పనీ చేయలేదు.. ఎవరైనా చేసినా ఓర్వలేదు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోపిడీ చేయాలన్నదే జగన్ లక్ష్యం. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్నదే చంద్రబాబు ధ్యేయం. ఇద్దరి నాయకుల మధ్య తేడా ప్రజలకు బాగా తెలుసని గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా డకౌట్ ఖాయమని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. రాష్ట్రంలో వైకాపాకు భవిష్యత్ లేదని జగన్‌కు అర్థమైందన్నారు. బుధవారం జగన్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన అసహనం బయటపడిందని చెప్పారు. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం. నవరత్నాల్లో ఒక్క రత్నమైనా జగన్ కోతల్లేకుండా అమలు చేశారా?ఆయనకు క్విడ్ ప్రోకో తప్ప పీపీపీ అంటే కనీసం అర్థం తెలుసా?మెడికల్ కాలేజీ టెండర్లలో పాల్గొనవద్దని బెదిరిస్తారా?ప్రజల కోసమే పీపీపీ మోడ్‌లో మెడికల్ కాలేజీల నిర్మాణం జరుగుతాయి. జగన్ వైఖరి నచ్చకే ప్రజలు వైకాపాను పాతాళంలోకి నెట్టారని డీబీవీ స్వామి అన్నారు.

## కాకినాడ మత్స్యకారులకు విముక్తి

### శ్రీలంక జైలు నుంచి నలుగురు విడుదల

**కాకినాడ :** నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా పొరపాటున శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించి, అక్కడి జైల్లో ఉన్న కాకినాడ మత్స్యకారులు ఎట్టకేలకు విడుదలయ్యారు. ఆగస్టు 4న కాకినాడలోని జగన్నాథపురం ప్రాంతానికి చెందిన బ్రహ్మానందం సహా మరో ముగ్గురు మత్స్యకారులను అక్రమంగా తమ సముద్ర జలాల్లోకి ప్రవేశించారన్న కారణంతో శ్రీలంక కోస్ట్‌గార్డ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని జాఫ్నా జైల్లో నిర్బంధించారు. కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్.. శ్రీలంకలోని భారత కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళితో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఎప్పటికప్పుడు దిల్లీలోని విదేశాంగశాఖ అధికారులను సంప్రదించి మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీలంకలోని భారత దౌత్య అధికారులు విస్తృత్ర సంప్రదింపులు జరిపి, మత్స్యకారుల తరఫున న్యాయపోరాటం చేసి వారిని విడిపించారు. గురువారం నలుగురు మత్స్యకారులను విడుదల చేసి వారి బోట్లను అప్పగించారు. భారత్ సరిహద్దులో లాంఛనాలు పూర్తయిన తర్వాత బోట్లలో సముద్రమార్గంలో మత్స్యకారులు మరో రెండు రోజుల్లో కాకినాడ చేరుకోనున్నారు.

# మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రి సమావేశంపై స్పష్టత



**మేడ్చల్ మల్కాజ్‌గిరి సమయం న్యూస్ సెప్టెంబర్ 11 :** ఈరోజు ఉదయం 11 గంటలకు మల్కాజ్గిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశం జరుగుతుందని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పాత్రికేయ మిత్రులకు, అధికారులకు సమాచారం ఇచ్చారు. కానీ ఒక గంటకు పైగా గడిచినా, ఇప్పటివరకు గౌరవ ఎమ్మెల్యే గారు గాని, ఆయన ప్రతినిధులు గాని, సంబంధిత సిబ్బంది గాని సమావేశానికి హాజరుకాలేదు.ఇంతవరకు ఎటువంటి సమాచారం కూడా ఇవ్వకపోవడం వల్ల అధికారులు, పాత్రికేయ మిత్రులందరూ ఎదు రుచూస్తూ అయోమయానికి గురవుతున్నారు. ఇచ్చిన సమయానికి హాజరుకాని ఈ నిర్లక్ష్యా న్ని ఎలా అర్థం చేసుకోవాలి.ప్రజల సమస్యలు చర్చించాల్సిన కీలక వేదికలో ఎమ్మెల్యే గారు లేకపోవడం విచారకరం. సమావేశం గురించి స్పష్టమైన సమాచారాన్ని వెంటనే అందించండి.

## మంజీరా నీటి సరఫరా" సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే గారికి వినతి పత్రం..



**కుత్బుల్లాపూర్ సమయం న్యూస్ సెప్టెంబర్ 11 :** ఈరోజు 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 2 సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని కలిసి కాలనీలోని పలు వీధుల్లో "మంజీరా నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంజీరా పైప్ లైన్ మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఫోన్ ద్వారా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్య ప్రభ, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు % కాలనీ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, రమణా రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## "పర్సాపూర్ రైతు వేదికలో యూరియా పంపిణీ పరిశీలన చేసిన కొడంగల్ ఏడీఏ శంకర్ రాథోడ్"





**కొడంగల్, సెప్టెంబర్,11-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామములో రైతు వేదికలో యూరియా పంపిణీని కొడంగల్ వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ పరిశీలించారు. రైతులకు సమయానికి ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు పావని, సుమ, అశ్విని ,రాజు మరియు పీఏసీయస్ ఇంచార్జీ వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

## " బ్లడ్ డొనేషన్ క్యాంపును" విజయవంతం చేయండి

- డాక్టర్ అన్నపూర్ణ. సూపరింటెండెంట్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ గజ్వేల్.

**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 11 :** గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నందు తేదీ 12. 09 2025 శుక్రవారం రోజున ఉదయం 9 :00 గంటల నుండి మధ్యాహ్నం1:30 వరకు . కే.హైమావతి.సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం "గివ్ బ్లడ్ సేవ్ లైఫ్"కార్యక్రమంలో భాగంగా వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేయబడింది .కావున యువతి,యువకులు, ఉత్సాహవంతులు, సేవా దృక్పథం ఉన్న కార్యకర్తలు, సామాజిక సేవా కార్యకర్తలు, యువజన సంఘ నాయకులు, అధికారులు, అనధికారులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ కే.హైమావతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్ విచ్చేయుచున్నారు. కావున వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములై, ఈ కార్యక్రమూలో పాల్గొని ఎందరుకో ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు.ఇదొక చక్కటి సదవకాశమని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము.

# మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి సిద్ధం చేయాలి

- త్వరలో వీటిని సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి






**హైదరాబాద్, సెప్టెంబర్ 11( సమయం న్యూస్) :** ఎన్ బీ టీ నగర్ లోని మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు.

గురువారం బంజారాహిల్స్ డివిజన్ లోనీ ఎన్ బీ టీ నగర్ మహిళ భవన్ మరియు మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గారు పెండింగ్ పనులు పరిశీలించారు.మహిళ భవన్, ఫంక్షన్ హాల్, రోడ్డుపెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు మేయర్ సూచించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకున్నారని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కొనియాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆత్మ గౌరవంతో నిలబడేలా సీఎం రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు అనేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా నిలిచారని అన్నారు. వారి చేతుల మీదుగా ఎన్ బీ టీ నగర్ మహిళ భవన్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం కానుండడం సంతోషకర మన్నారు.అంతకుముందు మేయర్ బంజారాహిల్స్ లోనీ తన క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం కింద 17 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అలాగే సీఎం సహాయక నిధి నుంచి 4 లబ్ధిదారులకు రూ లక్ష 94 వేలు, సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక లబ్ధిదారుడికి రూ.2 లక్షల 50 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# పెన్షన్ దారుల సమస్యలపై ఈనెల 15న దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ ఏర్పాటు చెయ్యాలి

- ఎంపీడీవో ఆఫీస్ లో ఎమ్మార్పీఎస్
- విహెచ్పిఎస్ నాయకుల వినతి



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 11 :** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు చేతివృత్తుదారుల ఆసరా పింఛన్దారుల పింఛన్లు పెంచాలని ఈనెల 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా జగదేవపూర్ మండల తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు దేవదానం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి వికలాంగులను చేయూత పింఛన్దారులను మోసం చేస్తుందని అన్నారు అన్నారు. మా ప్రభుత్వం రాగానే మొదటి నెల నుంచి 4016 ఉన్న వికలాంగుల పింఛను 6016 ఇస్తామని మరియు చేయూత పింఛన్లు అన్నిటిని 2016 నుండి 4016 కీ ఇస్తామని చెప్పి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేదని వాపోయారు గత రెండు నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ ధరలు అనేక పోరాటాలు సభలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు వచ్చినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు అందుకని ఈనెల 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మండల కేంద్రాల్లో ఉన్న తహశీల్దార్ కార్యాలయం ముట్టడిని చేపట్టాం అందులో భాగంగానే జయదేవపూర్ మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని పెద్ద ఎత్తున ముట్టడిస్తామని హెచ్చరించారు. అదే రోజు సోమవారం కాబట్టి గ్రీవెన్స్ డే ఉంటుంది కాబట్టి ఎంపీడీవో ఆఫీసులో వికలాంగుల వితంతువుల చేయూత పింఛన్దారుల అన్ని సమస్యల పైన దరఖాస్తులను స్వీకరించడానికి ఒక ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈరోజు ఎంపీడీవో ఆఫీస్ లో ఎమ్మార్పీఎస్ వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జగదేవ్పూర్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు చేతివృత్తుల కార్మికులు పెన్షన్లు తీసుకునే ప్రతి ఒక్కరు కొత్తగా పెన్షన్ల అప్లై చేసుకునే వారు అందరూ 15వ తేదీన జరిగే జగదేవపూర్ తహసిల్దార్ కార్యాలయం ముట్టడిని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య నిర్మల్ నగర్ గ్రామ అధ్యక్షుడు కర్రి అశోక్ గోపాల్పూర్ గ్రామ అధ్యక్షుడు మాసపాక మహేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పోసానిపల్లి సాయిలు సుధాకర్ విహెచ్పిఎస్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ యాప్ ద్వారా పంటకోత ప్రయోగాలపై శిక్షణ

- ముఖ్య ప్రణాళికాధికారి రవీందర్

**మహబూబ్ నగర్ సెప్టెంబర్11( సమయం న్యూస్,). :** పంటకోత ప్రయోగాల డిజిటల్ ఆప్ పై శిక్షణా తరగతులను మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్. ఐ.సి సమావేశ మందిరం లోముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎస్.ఓ, ఏ.ఈ.ఓలు వారికి కేటాయించిన గ్రామాలలో పొరపాటు లేకుండా పంటకోత ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సేకరించిన వివరాలను సమయానికి డీజీసీఈఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు పంటకోత ప్రయోగములు నిర్వహిస్తున్నప్పుడు ప్రాథమిక కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. సేకరించిన వివరాలను సమయానికి డీజీసీఈఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పంటకోత ప్రయోగాలు కేవలం ఒక సర్వే కాకుండా, రైతులకు, ప్రభుత్వానికి ఉపయోగకరమైన అంచనాలు వేయడానికి ఉపయోగపడతాయని, పంటల దిగుబడి అంచనా వేయడానికి, ప్రభుత్వం వ్యవసాయం, పంటలపై తగు విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహద పడుతుందన్నారు. మార్కెట్ ధరలు, ఎగుమతులు, దిగుమతులు స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గణాంక అధికారులు నర్సింహులు,రాజేష్, ఎం.పి.ఎస్.ఓ లు, ఏ.ఈ.ఓ.లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

ఎంపీడీవో ఎం.జెంల నాయక్.




**రాయపోల్,సెప్టెంబర్11:** ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో ఎం.జెమ్లా అన్నారు. గురువారం రాయపోల్ మండలం పెద్ద ఆరేపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారం అందించాలన్నారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు విజృంభించకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ ముత్తలిబ్, సెక్రటరీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- జడ్చర్ల తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల ను తనిఖీ చేసిన కలెక్టర్






**మహబూబ్ నగర్ సెప్టెంబర్11( సమయం న్యూస్). :**విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.గురువారంజడ్చర్ల పట్టణంలో ఉన్న తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల1(ఇంగ్లీష్ మీడియం) జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు.మెనూ పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు విద్యార్థులకు డైట్ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, భోజనం సిద్ధం చేస్తున్న సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఆహారం అందించాలని ఆదేశించారు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో సౌకర్యాలు,భోజనం,బోధన ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,చదువు పైనే దృష్టి ఉంచాలని,తలిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించార ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు

# వేదికగా ఖమ్మం మహిళా మార్ట్

**ఖమ్మం సెప్టెంబర్ 11( సమయం న్యూస్) :** ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన లిమహిళా మార్ట్‌లి మూడు నెలల్లోనే విశేష ఫలితాలు సాధించింది. మహిళా సంఘాల కృషితో తయారైన ఉత్పత్తులకు మార్కెట్ లభించడంతోపాటు ఉపాధి అవకాశాలు పెరిగి, మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. మహిళా సంఘాలకు స్థిరమైన ఆదాయం లభించడమే కాకుండా, మధ్యవర్తుల అవసరం లేకుండా ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు సరుకులు నేరుగా చేరుతున్నాయి. సహజసిద్ధమైన, నాణ్యమైన ఉత్పత్తులపై ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ఈ మార్ట్ ద్వారా గ్రామీణ, పట్టణ మహిళలకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. ప్రజలు, వినియోగదారులు చూపుతున్న విశ్వాసం మహిళా మార్ట్ విజయానికి బలమైన పునాది అయింది. త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు, విభాగాలను ప్రవేశపెట్టే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.




**25 లక్షల విలువైన ఉత్పత్తుల కొనుగోళ్లు..** ఇప్పటివరకు మహిళా సంఘాల నుండి 25 లక్షల విలువైన ఉత్పత్తులు కొనుగోలు చేశారు. సాధారణ రోజుల్లో సుమారు 35 వేల రూపాయల సేల్స్ ఉండగా, వారాంతంలో 50 వేల రూపాయలను దాటుతున్నాయి. ఇప్పటివరకు రూ.18.75 లక్షల అమ్మకాలు జరగగా, మూడు నెలల్లోనే మార్ట్ లాభాల బాటలో పయనిస్తోంది. నేరుగా విక్రయాలు జరపడం వల్ల ఉత్పత్తిదారులకు లాభం అదే విధంగా వినియోగదారులకు సరసమైన ధర లభిస్తోంది.

**వెయ్యికి పైగా మహిళా సంఘాల ఉత్పత్తులు**

ఈ మార్ట్‌లో 20 మండల సమాఖ్యల 95 మహిళా సంఘాల చే ఉత్పత్తి అయిన బియ్యం, బెల్లం, తేనే, మసాలా పొడులు, గానుగ నూనెలు, పూజా సామాగ్రి, పప్పులు, పిండులు, మిల్లెట్స్, చేనేత వస్త్రాలు, మట్టి పాత్రలు, వెదురు ఉత్పత్తులు, క్లీనింగ్ ప్రొడక్టులు, హస్తకళా వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. మహిళా సంఘాలు స్వయంగా తయారు చేయడం వల్ల నమ్మకమైన, నాణ్యమైన వస్తువులు తక్కువ ధరలలో వినియోగదారులకు చేరుతున్నాయి.

**ప్రత్యేక ఆకర్షణగా టీ క్యాంటీన్**

వినియోగదారుల రాక పెరగడంతో లిటీ క్యాంటీన్‌లిను కూడా ఏర్పాటు చేశారు. రోజుకు సుమారు 4 నుండి 5 వేల రూపాయల సేల్స్ నమోదు అవుతోంది.

**వేలాది మహిళలకు ప్రత్యక్ష-పరోక్ష ఉపాధి**

మహిళా మార్ట్‌లో ప్రస్తుతం ఐదుగురు మహిళలు - భవాని, రజని, త్రివేణి, నాగలక్ష్మి, రజని పనిచేస్తున్నారు.




వీరు కార్పొరేట్ స్థాయిలో మార్ట్‌ను విజయవంతంగా నడుపుతూ కుటుంబ ఆదాయానికి తోడ్పడటమే కాకుండా జిల్లా ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములుగా నిలుస్తున్నారు. పరోక్షంగా వందలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. ఉత్పత్తి, ప్యాకేజింగ్, రవాణా వంటి విభాగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి వేలాది మందికి జీవనోపాధి కలుగుతోంది.

**మహిళా సాధికారతకు ప్రభుత్వ వినూత్న అడుగులు**

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం లిఇందిరా మహిళా శక్తిలి కార్యక్రమాన్ని అమలు చేస్తూ మహిళా సంఘాలను వ్యాపారావేత్తలుగా తీర్చిదిద్దుతోంది. వడ్డీ కేని రుణాలతో పాటు పెట్రోల్ బంకులు, ఆదర్శ పాఠశాలలు, మహిళా క్యాంటీన్లు, స్కూల్ యూనిఫారమ్ స్టిచింగ్ వంటి రంగాల్లో అవకాశాలు కల్పించిన ప్రభుత్వం, ఇప్పుడు మహిళా మార్ట్‌లతో మరో అడుగు ముందుకు వేసింది. ఖమ్మం మహిళా మార్ట్ విజయవంతం కావడంతో, ఇతర జిల్లాల్లో కూడా విస్తరణకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. మహిళా సంఘాలు తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకొని, సమాజంలో ఇతర మహిళలకు ప్రేరణగా నిలుస్తున్నాయి. ఖమ్మం మహిళా మార్ట్ మహిళల శక్తిని, సృజనాత్మకతను, కృషిని ప్రతిబింబిస్తూ జిల్లాలో మహిళల ఆర్థిక-సామాజిక అభివృద్ధికి, స్థానిక ఉత్పత్తుల ప్రోత్సాహానికి, సమాజ ప్రగతికి ఉదాహరణగా నిలుస్తోంది.

**ఖాళీగా ఉన్న నేను.. ఇప్పుడు 15 వేల సంపాదిస్తున్నాను" - భవాని**

"ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం మాతో పాటు ఎందరో మహిళల జీవితాల్లో మార్పు తీసుకొచ్చింది. పోటీ పెరగడంతో కొత్త ఉత్పత్తులు తయారీకి మహిళలు ముందుకు వస్తున్నారు. మార్ట్ ప్రారంభించినప్పుడు ప్రొడక్ట్స్ తక్కువగా ఉండేవి. సేల్స్ ఎక్కువ అవడం తో మహిళా సంఘాలలో ఆత్మవిశ్వాసం పెరిగి ఉత్పత్తులను పెంచారు తద్వారా ఎస్ హెచ్ జి, మార్ట్ రెండిటి రాబడి పెరుగుతోంది. ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. వినియోగదారులకు మరిన్ని ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చే విధంగా ఎస్ హెచ్ జి ల తో సమన్వయం చేస్తున్నాము. గతంలో నేను ఖాళీగా ఉండేదాన్ని, ఇప్పుడు నెలకు 15 వేల రూపాయలు సంపాదిస్తూ మార్ట్ నడపడం గర్వంగా ఉంది" మాకు ఈ అవకాశం కలిపించిన ముఖ్యమంత్రికి జిల్లా యంత్రాంగానికి రుణపడి ఉంటామని అని భవాని ఆనందం వ్యక్తం చేసింది.

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాద్యతగా కాపాడుకోవాలి

• జిల్లాకలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 11:( సమయం న్యూస్ )** అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక అటవీ శాఖ కార్యాలయం లో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ- వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హెూదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం



జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.



విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూఅటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి-వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108,అంబులెన్స్.102 అమ్మ ఓడి.1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్స్ ఆకాస్మిక తనికి

### చేసిన రాష్ట్ర ఈఏంఆర్ఐ సంస్థ హెచ్ ర్ స్టేట్ హెడ్ కిరణ్ కిశోర్





**తాండూరు,సెప్టెంబర్,11-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో గురువారం 108 అంబులెన్సు.102 అమ్మ ఓడి.1962 మొబైల్ వెటర్నరీ అంబులెన్సు లను ఆకస్మిక తనిఖీ చేసి.అంబులెన్సులో ఉండే రికార్డులు,మందులు పరికరాలు వాటి యెక్క పనితీరు.రాష్ట్ర ఈ ఏం ఆర్ ఐ సంస్థ హెచ్ ర్ స్టేట్ హెడ్ కిరణ్ కిషోర్ తనిఖీ చేసారు.అంబులెన్సు లో తగిన మందులు నిల్వ ఉంచుకొని అత్యవసర పరిస్థితితు ల లొ ప్రాథమిక చికిత్స, సకాలంలో మందులు వినియోగించే పేద ప్రజలకు సకాలంలో సేవలు అందించాలని, తగిన సూచనలు, సలహాలు అంబులెన్సు సిబ్బంది కి సూచించారు.ఈ కార్యక్రమం లొ ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి.వికారాబాద్ జిల్లా ఈ ఏం ఈ అబ్దుల్ రహీమ్ మరియు అంబులెన్సు సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుసేని ఉమ్రా దర్శనం పూర్తి



**హైదరాబాద్ సెప్టెంబర్ 11, (సమయం న్యూస్):** టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుసేని (ముజీబ్) పవిత్ర ఉమ్రా విజయవంతంగా ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం లభించింది. హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షుడు విక్రమ్‌కుమార్, కార్యదర్శి కురాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, టీఎన్జీవో ఇఎన్టి అధ్యక్షుడు తూముకుంట రాజు హుసేని గారిని శాలువాతో సత్కరించారు. ఈ వేడుకలో మాట్లాడుతూ ముజీబ్ గారు, "తన ఉమ్రా యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, ముఖ్యంగా ఉద్యోగుల కల్యాణం కోసం భగవంతుడిని ప్రార్థించాను. ఆయన కరుణా దృష్టి రాష్ట్రంపై, ఉద్యోగులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు.

## సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 11:(సమయం న్యూస్ ) :** రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేది, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరులు హెల్మెట్లు సీటు బెల్ట్ లకు ప్రాధాన్యాత ఇవ్వండి.

● రోడ్డు భద్రతా కమిటీ చైర్మెన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 ::** సుప్రీంకోర్టు రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే (రిటైర్డ్) పౌరులు హెల్మెట్లు, సీట్ బెల్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో రోడ్డు మరణాలను నివారించడానికి కీలకమైన హెల్మెట్, సీట్ బెల్టు ధరించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన చెప్పారు. హెల్మెట్ లేదా సీట్ బెల్టు ధరించడం అనే సాధారణ చర్య మిమ్మల్ని, మీ ప్రియమైన వారిని రక్షించుకోవడానికి అత్యంత ప్రభావవంతమైన ఏకైక మార్గం. ఈ కీలకమైన మార్పును తీసుకురావాలని, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణలోని ప్రతి రోడ్డు వినియోగదారుని మేము నేరుగా విజ్ఞప్తి చేస్తున్నాము." అని ఆయన అన్నారు. పోలీసు శాఖ సమర్పించిన ప్రమాదాల డేటా ప్రకారం, 2024లో తెలంగాణలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల 3,137 మంది ప్రాణాలు కోల్పోగా, సీటు బెల్టులు ధరించకపోవడం వల్ల 482 మంది మరణించారు. ఈ గణాంకాల వెనుక ఒక వ్యక్తి జీవితం అర్థాంతరంగా ముగిసిపోయిందని, తప్పించుకోగలిగే నష్టంతో ఒక కుటుంబం నాశనమైందని స్పష్టంగా బాధాకరమైన జ్ఞాపకం. "2024 నుండి వచ్చిన ఈ గణాంకాలు ఒక కీలకమైన అంశాన్ని చెబుతున్నాయి. రహదారి భద్రత అనేది వ్యక్తిగత బాధ్యతకు సంబంధించిన విషయం" అని జస్టిస్ సప్రే పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం అనేది ప్రమాదాలలో గాయం లేదా మరణ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించే కీలకమైన భద్రతా చర్యలు అని ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటన కోసం రాష్ట్రానికి వచ్చిన జస్టిస్ సప్రే, హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడంపై ప్రజలలో అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కూడా ఆయన చెప్పారు. హెల్మెట్లు, సీట్ బెల్ట్ లు రెండూ సరళమైనవి, ప్రాణాలను రక్షించే పరికరాలు, ఇవి ప్రమాదం జరిగినప్పుడు తీవ్రమైన గాయం లేదా మరణాన్ని నివారిస్తాయి. వాటిని ధరించడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, తరచుగా చట్టపరమైన బాధ్యత, మరియు అవి ప్రమాదం నుండి బయటపడే అవకాశాలను గణనీయంగా పెంచుతాయిని అన్నారు. స్థానిక పాఠశాలలు, పోలీసు అధికారులు, వైద్యులు, అన్ని వర్గాల డ్రైవర్లతో సహా స్వచ్ఛంద సేవకుల ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంలో ప్రభుత్వం పాత్రను జస్టిస్ సప్రే గుర్తు చేశారు. రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చాలి, లైసెన్స్, బీమా గడువు ముగియక ముందే వాహనదారులకు ఎలర్ట్ లు పంపాలి. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలను నెలకోసారి నిర్వహించాలి అని సూచించారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం



**కొత్త గూడెం సెప్టెంబర్ 11( సమయం న్యూస్). :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగ బాబు క్యాంప్, కొత్తగూడెం లో ఉన్న భవిత సెంటర్ లో మూగ,చెవిటి పిల్లలకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగ పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏం. రాజేందర్ మాట్లాడుతు వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు. దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని తెలిపారు. అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగ న్యాయమూర్తి తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడానికి కావలసిన అన్ని సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించేలా చూడాలని, అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు. ముగ్గురు బదిరి పిల్లలకు వినికిడి పరికరం ను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయం తో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇ . ఎన్. టీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీన్, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎం హెచ్ జయలక్ష్మి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన, ఎంఈఓ బాలాజీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, భవిత సెంటర్ సిబ్బంది, స్టాఫ్ నర్స్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్స్డ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్షను సజావుగా నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.



**వికారాబాద్, సెప్టెంబర్,11-09(సమయం న్యూస్) :** గురువారం సెప్టెంబర్ 14న నిర్వహించే లైసెన్స్డ్ సర్వేయర్ల సప్లిమెంటరీ పరీక్ష నిర్వహణకు సంబంధించి అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమన్వయ సమావేశ నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... పరీక్షను సజావుగా నిర్వహించేందుకు గాను అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. థియరీ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు,ప్లాటింగ్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పరీక్షలో ఉత్తీర్ణత సాధించని 76 మంది థియరీ అభ్యర్థులు, 92 మంది ప్లాటింగ్ అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి కాపీయింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు,మొబైల్ ఫోన్లను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రానికి వచ్చే అభ్యర్థులు ఏదేని ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకురావాలని ఆయన సూచించారు. పరీక్ష రోజున నిరంతర విద్యుత్తు ఉండేలా రేపు జాగ్రత్తగా తీసుకోవాలని సంబంధిత అధికారికి సూచించారు. పరీక్ష కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ కు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బందిని నియమించాలని డిఎంహెచ్ఓ లలితా దేవికి సూచించారు. పరీక్ష కేంద్రం వద్దకు ఇతరులు ప్రవేశించకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. సమన్వయ సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామిరెడ్డి, డిహెచ్ఎస్ఓ సత్తార్, జడ్పీహెచ్ఎస్, ప్రధానోపాధ్యాయులు, సి.రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రోడ్డు భద్రత చర్యలు, నిర్వహణ తీరు బాగుంది

- రోడ్డు భద్రత ఏర్పాట్ల.
- క్షేత్రపరిశీలనలో SCCoRS చైర్మన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 11( సమయం న్యూస్)2025:** నగరం అంతటా రోడ్డు భద్రత, నిర్వహణను మెరుగుపరచడంలో జీహెచ్ఎంసీ తీసుకున్న చర్యలు బాగున్నాయని సుప్రీంకోర్టు రోడ్ సేఫ్టీ కమిటీ (SCoRS) చైర్మన్ , సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ప్రశంసించారు. గురువారం, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో కలిసి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే, జూబ్లీ హిల్స్‌ను మాదాపూర్‌కు అనుసంధానించే జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 45 ఫ్లైఓవర్‌ను , కొండాపూర్ ను గచ్చిబౌలి తో అనుసంధానించే పి. జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్ పైన ప్రమాదాలు జరగకుండా జీహెచ్ఎంసీ తీసుకున్న భద్రత చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెచ్చరిక సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు, CC కెమెరాలు, వేగాన్ని నియంత్రించడానికి రంబుల్ స్ట్రిప్‌లు, చెవ్రాన్ బోర్డులు, కాంక్రీట్ అడ్డంకులు, రాత్రిపూట లైటింగ్ కోసం వీధి లైట్ల ఏర్పాట్లు సహా అనేక భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్



ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తీసుకున్న పటిష్ట చర్యలను చైర్మన్ కు కూలంకషంగా వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు జీహెచ్ఎంసీ తీసుకున్న భద్రత చర్యల పట్ల జస్టిస్ సప్రే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే మాట్లాడుతూ.. ప్రతి జీవితం విలువైనది. నిర్లక్ష్యం కారణంగా అమాయకుల ప్రాణాలు కోల్పోకూడదు" అని పునరుద్ఘాటించారు. తరువాత, జస్టిస్ సప్రే నానక్‌రామ్‌గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (HGCL) కార్యాలయాన్ని సందర్శించారు, అక్కడ అధికారులు ఔటర్ రింగ్ రోడ్ (ORR) పై ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ (ITS) మరియు హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (HTMS) వంటి అధునాతన సాంకేతికతల ద్వారా నిర్వహించబడే ORR మీదుగా ప్రతిరోజూ 2.5 లక్షలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా పటిష్ట పర్యవేక్షణ, భద్రత, నిఘా చర్యలతో పాటు, అనుకోకుండా వాహనదారులు ప్రమాదాల బారిన పడినప్పుడు సత్వర స్పందనకు, అత్యవసర వైద్య చికిత్స కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు వివరించారు. హెచ్ ఎం డి ఏ అర్బన్ ఫారెస్ట్రీ వి ఎస్ ఎన్ వి,జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి , మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్‌లతో క్షేత్రతనిఖీలో SCCoRS చైర్మన్ వెంట ఉన్నారు.

**వర్షం కారణంగా ప్రభావితమైన శిథిలావస్థలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలు, వసతిగృహాల, కళాశాలల భవనాలకు సంబంధించి**

# ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలి

● కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

**మెదక్ సెప్టెంబర్ 11( సమయం న్యూస్) :** గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్,ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఈ.ఈ టీ జి డబ్ల్యూ ఐ డి సి,(రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలికసదుపాయాల అభివృద్ధి సంస్థ)ఏ ఈ ,డి ఇ లు అన్ని సంక్షేమ పాఠశాలల అధికారులు, ఆర్ సి ఓ లతో గూగుల్ మీట్ ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్, కళాశాలలు పాఠశాలలు జిల్లాలో108 ఉన్నాయని వర్షాకాలన్ని దృష్టిలో



ఉంచుకొని పురాతన పాఠశాలలు వసతిగృహాలు శిథిలావస్థకు చేరుకుని కూలిపోయే ప్రమాదం ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ , పరిశీలించి మరమ్మత్తులకు గురి అయిన వాటిని వెంటనే గుర్తించి నివేదికలు తయారుచేసి. అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగాక్షేత్రస్థాయిలో నివేదికలు తయారు చేసేటప్పుడు పారదర్శకత పాటిస్తూ గడువు తేదీలోగా తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పాఠశాలలకు వసతిగృహాలకు అవసరమగు మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో అన్ని సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు ఇరిగేషన్ పంచాయతీరాజ్, ఈ. ఈ టి డబ్ల్యూ ఐ డి సి అధికారులు పాల్గొన్నారు.

# విధుల యందు బాధ్యతారహిత్యంతో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

- అనధికారికంగా కొల్చారం వైద్య సిబ్బంది
- విధులకు గైర్హాజరవుతున్నట్లు ఆకస్మిక
- సందర్శనలో గుర్తించిన కలెక్టర్
- బాధ్యతారాహిత్యానికి కొల్చారం ఆరోగ్య కేంద్ర
- సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న కలెక్టర్
- కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని
- ఆకస్మిక సందర్శనలో వైద్య సిబ్బందిపై వేటు
- సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కోల్చారం సెప్టెంబర్ 11( సమయం న్యూస్) :** కొల్చారం పీహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.



విధులలో నిర్లక్ష్యం వహిస్తూ హాజరు పట్టికలో సంతకం చేసి విధులకు గైరాజర్ అయిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం చర్య తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శన సమయంలో, మెదక్ జిల్లా కుల్చారం పిహెచ్‌సికి చెందిన కింది ఉద్యోగులు ఎటువంటి సమాచారం లేకుండా, ముందస్తు అనుమతి లేకుండా హాజరు పట్టికలో కింద సంతకం చేసిన వ్యక్తి నుండి ఎటువంటి సెలవు మంజూరు లేకుండా అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్నట్లు గమనించినట్లు కలెక్టర్ తెలిపారు., విధులకు హాజరైనట్టు అటెండెన్స్ రిజిస్టర్లో ఉన్నప్పటికీ అనధికారికంగా వారు విధుల్లో అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక విచారణ నిర్వహించిన తర్వాత, ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (DMHO) డాక్టర్ శ్రీరామ్‌ను ఆయన ఆదేశించారు.

# సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- కోస్గి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కమ్యూనిటి ఆరోగ్య కేంద్రాన్ని
- కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ

**కోస్గి మున్సిపాలిటీ,(మం)సెప్టెంబర్,11-09(సమయం న్యూస్) :** సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. అన్ని వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని క్యాజువాలిటీ, రక్త పరీక్షల గది, మెయిల్, ఫిమేల్, చిన్నపిల్లల వార్డులతో పాటు రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి



అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలోని వైద్య బృందంతో ఆస్పత్రి ప్రగతి, పనితీరు పై సమీక్ష జరిపారు. ఆస్పత్రికి సంబంధించిన ప్రగతి నివేదికను, పలు రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రి క్యాడర్ స్ట్రెంత్, ఖాళీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతేడాది ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు, అడ్మిషన్, డిశ్చార్జి వివరాలతో పాటు సాధారణ ప్రసవాలు, సిజరిన్ లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రి ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు అందించిన వైద్య సేవల పూర్తి వివరాలు, ఆస్పత్రికి అవసరమైన సదుపాయాలు సౌకర్యాలు ఏమేమి అవసరమో ఒక నివేదిక తయారుఇవ్వాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ మల్లికార్జున్ ను ఆదేశించారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ

## సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు చెల్లవు

**హైదరాబాద్ సెప్టెంబర్ 11 (సమయం న్యూస్):** సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెడుతున్న తీరుకు తెలంగాణ హైకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది. ఒక ట్వీట్ చేసినందుకు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసినందుకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా పోస్టులు చేసినందుకు కేసులు పెడతామంటే చెల్లదని, కేసులు పెట్టే ప్రతి వ్యక్తి ఏ విధంగా తనకు వ్యక్తిగతంగా నష్టం జరిగిందో చెప్పాల్సిన అవసరం బాధ్యత ఉంటుందని అప్పుడే ఎఫ్ఐఆర్లు నమోదు చేయాలని కఠినమైన ఆదేశాలను మార్గదర్శకాలను జారీ చేసింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా చేసిన పోస్టుల వలన మనోభావాలు దెబ్బతి న్నాయి, సామాజిక సమతుల్యత దెబ్బతింటుంది అంటూ అసత్యపు పునాదుల పైన ఆక్రమ కేసులు ఇప్పటిదాకా పెట్టిన ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. హైకోర్టు తన తీర్పులో ఇచ్చిన మార్గదర్శకాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు ఫిర్యాదుదారుడు స్వయంగా బాధితుడా కాదా అనేది నిర్ధారించుకోవాలి, మూడవ పక్షం చేసే ఫిర్యాదులు పరువు నష్టం కేసులలో చెల్లవు. ప్రాథమిక విచారణ లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకూడదు. అంతేకాకుండా, కేవలం రాజకీయ విమర్శలు లేదా కఠినమైన వ్యాఖ్యలను నేరంగా పరిగణించకూడదు. హింసను ప్రేరేపిస్తేనే అలాంటి కేసులు నమోదు చేయాలి. పరువు నష్టం అనేది నాన్-కాగ్నిజబుల్ నేరం కాబట్టి, నేరుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయ కుండా, ఫిర్యాదుదారుడు మెజిస్ట్రేట్‌ను సంప్రదించాలని హైకోర్టు సూచించింది. చివరగా, పోలీసులు అరెస్టు చేసే టప్పుడు ఆర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశా లను తప్పనిసరిగా పాటించాలని, రాజకీయ ప్రేరేపితమైన లేదా నిరాధారమైన ఫిర్యాదులను తిరస్కరించాలని ఆదేశించింది.

**హైకోర్టు తీర్పు: ప్రజాస్వామ్యానికి విజయం, ప్రభుత్వానికి చెంపపెట్టు...**బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లను రీట్వీట్ చేసినందుకుగానూ సోషల్ మీడియా యోధుడు శశిధర్ గౌడ్, అలియాస్ నల్ల బాలుపై పోలీసులు అక్రమంగా నమోదు చేసిన మూడు కేసులను హైకోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ, ఇది సామాజిక మాధ్యమాల పోస్టులపై అడ్డగోలుగా కేసులు పెట్టే ప్రభుత్వాలకు 'చెంపపెట్టు లాంటి తీర్పు' అని అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 21 నెలలుగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలపై రాజకీయ ప్రేరేపితమైన కేసులు పెట్టి వేధిస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

**స్వేచ్ఛను అణచివేయడం ఆపాలి: కేటీఆర్ డిమాండ్**

హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ కేటీఆర్ తెలంగాణ డీజీపీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌కు ఒక విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ మద్దతుదారులు, సోషల్ మీడియా యోధులపై వేధింపులను తక్షణమే ఆపాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అణచివేత కార్యక్రమాలను పక్కన పెట్టి ప్రజా స్వామ్య స్ఫూర్తితో ముందుకు నడవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తన కార్యకర్తలకు, కేసీఆర్ నాయక త్వాన్ని తిరిగి తీసుకురావడానికి పోరా డుతున్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- మెనూ ప్రకారం భోజనం
- విద్యార్థులు శ్రద్ధ గా చదవాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగాం సెప్టెంబర్ 11( సమయం న్యూస్).:** పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు జనగామ మండలం చౌడారం లోని మాడల్ స్కూల్, కేజీవీబీ ని గురువారం కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు ముందుగా పాఠశాల ల పరిసరాలను పరిశీలించి... ఎప్పటికప్పుడు.. పిచ్చి మొక్కలను తొలగిం చాలని,శానిటేషన్ నిర్వహించాలన్నారు విద్యార్థులు కూడా వారి రూమ్ లను నీట్ గా పెట్టుకోవాలన్నారు అనంతరం..మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి... ఆహారం ఎలా ఉంది... మెనూ ప్రకారం ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని.... విద్యార్థులు మంచిగా తింటేనే ఆరోగ్యం గా ఉంటారన్నారు అనంతరం 9,10 వ విద్యార్థులతో మాట్లాడుతు.... ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తున్నారు.... లేచాక మీరు ఎ ఎ పనులకి ఎంత సమయం కేటాయిస్తున్నారు అని ఒక్కో విద్యార్థి ని అడిగి తెలుసుకున్నారు10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు రావాలి అంటే ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకోవా లన్నారు కష్టం గా ఉన్న సబ్జెక్ట్ ల పైన ఎక్కువ ఫోకస్ పెట్టడం, రివిజన్ చేయడం లాంటివి ఇప్పటి నుండే అలవాటు చేసుకోవాలన్నారు 10 వ తరగతి లో మంచి మార్కులను స్కోర్ చేసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు ఈ కార్యక్రమం ల్లో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- భద్రకాళి దేవాలయం మాఢ వీధుల నిర్మాణ పనుల
- పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ: సెప్టెంబర్ 11( సమయం న్యూస్) :** భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణ పనుల పురోగతిని కుడా, దేవాదాయ, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి గురించి అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా అంతకుముందు భద్రకాళి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం ముందు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సూచించారు. వచ్చేనెల దసరా నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి దర్శన నిమిత్తం వస్తుంటారు కాబట్టి అందుకు తగిన ఏర్పాట్లను చేయా లన్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేం దుకు ఆలయం ముందు, పార్కింగ్ స్థలాల్లో ఉన్న షాపులను పక్కకు మార్చాలని అన్నారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, భద్రకాళి దేవాలయ ఈవో రామల సునీత, ఏసీపీ సత్యనారాయణ, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, భద్రకాళి ఆలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ డాక్టర్ శివ సుబ్ర హ్మణ్యం, ట్రస్ట్ బోర్డు సభ్యులు శ్రవణ్ కుమార్ రెడ్డి, వీరన్న, పూర్ణ చందర్, స్రవంతి, సతీష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా హనుమకొండలోని వెయ్యి స్తంభాల దేవా లయం వద్ద రానున్న బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్థల పరిశీలన చేశారు. ఏర్పాట్ల సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి కావాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ: సెప్టెంబర్ 11( సమయం న్యూస్).:** ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులలో భాగంగా మిగిలిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులు, ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంక్షన్ సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైట్ల ఏర్పాటు, తదితర అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, స్థానిక తహసిల్దార్ ఏవిఎన్వి ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



**సమయం న్యూస్ హైదరాబాద్.:** బెంగళూరులో జరిగే మూడు రోజుల 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (CPA) ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి ఈరోజు శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసన పరిషత్ ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు.

# డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులకి విద్య నిందించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్



**నిజామాబాద్ సెప్టెంబర్ 11( సమయం న్యూస్) :** టాస్ అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా నేడు నిజాంబాద్ జిల్లా అబ్జర్వర్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీమతి క్రాంతి రెడ్డి గారు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శ్రీ అంకిత్ ఐఏఎస్ గారిని కలిసి ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల ప్రాధాన్యత ఎన్రోల్మెంట్ గురించి చర్చించడం జరిగింది ఇందులో భాగంగా అంకిత్ గారు మాట్లాడుతూ జిల్లాలోని డ్రాప్స్ ను గుర్తించి వారు చెడులు వ్యసనాలకు లోను కాకుండా వారిని పదవ తరగతి మరియు ఇంటర్మీడి యట్ లో అర్హతలకు అనుగుణంగా విద్య నేర్పించడం జరుగుతుందని సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఇది ఒక సదవకాశమని వారు తెలియజేశారు అదేవిధంగా గడువులోగా జిల్లాకు ఇచ్చినటువంటి టార్గెట్ ను పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు ప్రకటనలో తెలియజేశారూ

# నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం పని తీరుపై సమీక్ష





**నిజామాబాద్, సెప్టెంబర్ 11( సమయం న్యూస్).:** నిజామాబాద్ నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం పని తీరుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష జరిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలెక్టర్ సమావేశమై నూతన భవన నిర్మాణాలకు అనుమతులు, క్రబద్దీకరణ, అక్రమ కట్టడాలపై చేపట్టిన చర్యలు తదితర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత ఫైళ్లను తనిఖీ చేసి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అదనపు కమిషనర్ రవిబాబు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# ఒక్కసారి వరి వేస్తే ఆరు సార్లు కోత.

- 17 దేశాలతో పాటు తమిళనాడు,
- ఒడిశాలో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం

ఒక్కసారి నాట్లేసి మూడేళ్లలో వరుసగా ఆరు సార్లు పంట కోసుకునే రోజులు రానున్నాయి. ఇలాంటి వరిని 'పెరెన్నియల్ రైస్'(పీఆర్) అంటున్నారు. ఈ విలక్షణ వరి వంగడాలను రూపొందించుకున్న చైనా ఏడేళ్లుగా సాగు చేస్తోంది. ఉత్పత్తి ఖర్చులు 40% మేరకు తగ్గుతాయి. నికరలాభం పెరుగుతుంది.పనిలో పనిగా భూసారం, జీవవైవిధ్యం కూడా పెరుగుతుంది. చైనా తదితర దేశాల్లో ఏటేటా పీఆర్ వరి సాగు విస్తరిస్తోంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) కూడా దీనిపై తాజాగా దృష్టి సారించింది. 'ఫార్మింగ్ సిస్టం' జర్నల్ తాజా సంచికలో భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ షణ్ముగం రాసిన అధ్యయన పత్రం ఆధారంగా ప్రత్యేక కథనంఖర్చులు పెరిగిపోవటం, ఆదాయం తగ్గిపోవటం, నీటి అవసరాలు పెరగటం, భూసారం క్షీణించటం, హరితగృహ వాయు-ువులతో పర్యావరణానికి తీరని హాని జరగటం.. ఇవీ ప్రస్తుతం మన దేశంలో వరి వ్యవసాయాన్ని వేధిస్తున్న సవాళ్లు. దాదాపు ఈ సమస్యలన్నిటికీ ఏకకాలంలో చెక్ పెట్టే అద్భుతమైన 'పెరెన్నియల్ రైస్' వంగడాలను చైనా శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ వరి వంగడాలను చైనాలో రైతులు ఏడేళ్లుగా సాగు చేస్తున్నారు.సాధారణంగా వరి పంటను ఒక్కసారి నాటితే ఒక్కసారే పంట చేతికి వస్తుంది. తర్వాత సీజన్‌లో మళ్లీ దున్ని, దమ్ము చేసి, నాట్లు వేసుకుంటున్నాం. ఈ వంగడం ఒక్కసారి నాటితే చాలు. మొత్తంగా చూస్తే పీఆర్ వరుసగా 6 సీజన్లలో తిరిగి పెరిగే వరి పంటను కోసుకోవచ్చు. పటిష్టంగా ఉండే కుదుళ్లు పంట కోసిన తర్వాత మళ్లీ చిగురించి, పిలకలన్నీ మొదటి పంటలాగే ఏపుగా పెరగటం పీఆర్23 వంగడం ప్రత్యేకత.

# అటవీ అమరవీరులకు జోహార్లు.

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, సెప్టెంబర్-11( సమయం న్యూస్) : అటవీ అమరవీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులు అర్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బంది జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం అటవి శాఖ సిబ్బంది చేపట్టిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు పశు వైద్య మందుల పంపిణీ



వికారాబాద్, సెప్టెంబర్,11-09(సమయం న్యూస్) : ప్రభుత్వ పశు వైద్యశాలలో మందులు లేక పాడి రైతులు మరియు సిబ్బంది ఇబ్బందులు పడుతూ ఎదురు చూస్తుండగా గత వారం పశు వైద్యా నికి అవసరమైన అన్ని రకాల మందులు జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలకు పంపిణీ అయినాయి.హైదరాబాద్ లోని డైరెక్టర్ కార్యాలయం నుండే మందుల ఆర్డర్స్ ఇవ్వగా అన్ని జిల్లాకార్యాలయాలకు మందులు పంపిణీ చేయబడినాయి.సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల టీకాలు వర్షాకాల ప్రారంభం నుండే అందుబాటులో ఉండగా గొర్రెమేకలలో చిటుకు వ్యాధి,అమ్మతల్లి రోగం, బ్లూటంగ్ సొల్లు రోగం మరియు పి పి ఆర్ వ్యాధి నివారణ టీకాలు,ఆవు గేదెలలో జబ్బవాపు గుండె వాపు రోగాలు గాలికుంటూ వ్యాధి మరియు ఎల్ ఎస్ డి చర్మ ముద్ద వైరల్ రోగ నివారణ టీకాలు వేయడం జరిగింది.గతంలో మాదిరిగానే త్వరలో అన్ని గొర్రె మేకలకు నట్టల మందులు కూడా సప్లై అవబోతున్నట్లు హెడ్ ఆఫీసు నుండి సంకేతాలు అందాయి.75% సబ్సిడీ పై గడ్డివిత్తనాల కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయి.సిబ్బంది కొరతా చాలా ఉన్నప్పటికీ ఖాళీగా ఉన్న సెంటర్స్ కు ప్రక్క సెంటరు నుండి ఇంచార్జి %డ% డిప్యూటేషన్ పద్ధతి ద్వారా జిల్లాలోని అన్ని సెంటర్స్ నుండి పశువైద్య సేవలు అందించడానికి సాయశక్తులా కృషి చేస్తున్నామని జిల్లా పశు వైద్య అధికారి సదానందం తెలియచేశారు

## అందరికి అందుబాటులో యూరియా

● రైతు భరోసా డేటా ఆధారంగా యూరియా పంపిణీ

● 6 సొసైటీ కేంద్రాల లో ఒకే రోజు 75 టన్నుల యూరియా పంపిణీ

మహబూబాబాద్, సెప్టెంబర్.11( సమయం న్యూస్):గౌరవ జిల్లా కలెక్టర్అద్వైత్ కుమార్ సింగ్ గారి ఆదేశానుసారం గురువారం రైతులకు రైతు భరోసా డేటా ప్రకారం ముందస్తు సమాచారను సొసైటీల ద్వారా, వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సిబ్బంది ద్వారా సమాచారం అందించి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న ఆధ్వర్యంలో నెల్లికుదురు మండలంలో ఆరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కేంద్రాలలో 75 మెట్రిక్ టన్నుల యూరియాను ఏకకాలంలో రైతులకు సక్రమంగా పంపిణీ చేశారన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం లో తహసిల్దార్ ch. నరేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్, SI ch. రమేష్, సమస్త వ్యవసాయ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధికారులు, సిబ్బంది , రైతులు, ు పాల్గొన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఒక ఇసుక ట్రాక్టర్ పట్టివేత

● కోస్గి ఎస్సై బాలరాజు





కోస్గి మున్సిపాలిటీ (మం)సెప్టెంబర్,11-09(సమయం న్యూస్) : నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మొరం తరలిస్తున్న రెండు టిప్పర్లు, ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను టాస్క్ ఫోర్స్, కోస్గి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి కోస్గి శివారులో పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి టిప్పర్ డ్రైవర్ లు,ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలరాజు తెలిపారు.కోస్గి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలించిన, మొరం తరలించిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బాలరాజు తెలిపారు.

# భూభారతి తో రైతులకు ఎంతో మేలు

● వెల్దుర్తి మండల తహసిల్దార్ బాలలక్ష్మి



వెల్దుర్తి సెప్టెంబర్ 11,(సమయం న్యూస్): వెల్దుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వెల్దుర్తి తహశీల్దార్ బాల లక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతిలో వెల్దుర్తి మండల రైతులు 2436 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ బాల లక్ష్మి తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆదేశాలమేరకు భూభారతితో పాటు ఇతర గ్రామసభల ద్వారా రైతులు దరఖాస్తు చేసుకున్న అర్జీలను పరిశీలిస్తున్నామన్నారు.గ్రామసభల ద్వారా 120 వలు భూసంబంధిత సమస్యలను పరిష్కరించాలని దరఖాస్తులు రాగ, అందులో 95 దరఖాస్తులు పరిష్కరించామన్నారు. భూభారతిలో పిఓటి 1214, సాదా బైనామా265, మిస్సింగ్ సర్వే 505, పాసుబుక్ కరెక్షన్ 54, ల్యాండ్ మేటర్ కరెక్షన్12 ఎక్సెంట్ కరెక్షన్ 45, పౌతి కోసం 78, పెండింగ్ వెరిఫికేషన్ 70, అటవీ రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం ఎదు, భూముల్లో కబ్జాలు ఉండి కొత్త పాస్ బుక్కుల మంజూరు కోసం 123 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం మండల రెవెన్యూ అధికార బృందామంత సంయుక్తంగా కలిసి క్షుణ్ణంగా దరఖాస్తులనుపరిశీలించి సమస్యలను పరిశీలిస్తామన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

● తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ

● కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్,



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 11 సమయం న్యూస్.: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా జరిపేటి జైపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను గురువుగా భావించాలని సత్యం సేవా క్రమశిక్షణతో విద్యార్థులు మెలగాలని ఆయన సూచించారు, ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసించిన వారే కలెక్టర్. ఎస్పీలు. ఉపాధ్యాయులు. రాష్ట్రపతి పదవులు పొందారని ఆయన గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయించిన వారికి ఉన్న భూములు సైతం అమ్ముకోవాల్సిందేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కార్పొరేటర్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడికి గురి చేస్తున్నాయని విద్యార్థులు శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యావంతులుగా మారాలని కోరారు. అనంతరం అధ్యాపకులకు జరిపేట జైపాల్ చైర్మన్ చేతుల మీదుగా షీల్డ్ అందచేయడం జరిగింది

## మీడియా వరస కథనాలకు స్పందించిన. హైడ్రా కమిషనర్ రంగనాథ్.



శేరిలింగంపల్లి సెప్టెంబర్ 11 సమయం న్యూస్: రంగారెడ్డి జిల్లా చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు ఏకంగా ఏరులై పారి అండర్పాస్ రైల్వే బ్రిడ్జి లోకి ప్రవేశించడంతోపాటు నిండుకుండను తలపిస్తుంది, ఈ సమస్యను నేటి వరకు ఐదు కథనాలను మీడియా ద్వారా ప్రచురించడంతో కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకురావడంతో గురువారం ఆయన సిబ్బందిని పంపించి వర్షపు నీటిని తొలగిస్తున్నారు, ఇప్పటికే రెండు ఫీట్ల నీళ్లు తగ్గడంతో స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికే రెండు సైడ్లలో రెండు ఆయిల్ ఇంజన్లు ఒకవైపు మరోవైపు మరో ఆయిల్ ఇంజన్ ఫిట్టింగ్ చేసి పంపింగ్ చేస్తున్నారు. ఇదే రోజు రాత్రి 9 గంటల వరకు వర్షపు నీటిని పూర్తిగా తొలగించి వేస్తామని హైడ్రా సిబ్బంది తెలిపారు...

## రెండు బైకులు ఢీ కొని ఇద్దరు యువకులు మృతి



పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 11,(సమయం న్యూస్): రెండు బైకులు ఢీ కొని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. జిన్నారం సిఐ నయిమొద్దీన్ కథనం ప్రకారం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని దాగిగూడెం గ్రామానికి చెందిన ఎంకిరిగారి నర్సింగ్ రావ్(49) సుల్తాన్ పూర్ లోని ఓ పరిశ్రమలో విధులు నిర్వహించేందుకు బైక్ పై వెళుతున్నాడు. జిన్నారంలోని ప్రధాన రహదారి శివాజీ స్టేడియం వద్ద కొడకంచి వైపు నుండి ఎదురుగా వస్తున్న నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన బత్తుల మహేష్ (26) మరో బైక్ అదుపుతప్పి ఢీకొట్టడంతో ప్రమాద స్థలం లోనే నర్సింగ్ రావు మృతి చెందాడు.బత్తుల మహేష్ తీవ్రగాయాలతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నయిముద్దీన్ తెలిపారు.

# పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

● జిహెచ్ఎంసి అధికారులు, కాంట్రాక్టర్లతో అభివృద్ధి పనులపై సమీక్ష

● పటాన్ చేరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు, సెప్టెంబర్ 11(సమయం న్యూస్): పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవనిపటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో జరిగిన సమీక్షా సమావేశంలో భారతి నగర్, పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్లలో కొనసాగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు.సీసీ రోడ్లు, మురుగు కాలువలు, కమ్యూనిటీ హాళ్ళు, స్మశాన వాటికలు, పార్కులు తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. నిధుల కొరత లేకపోయినా పనులు ఆలస్యమవుతున్నాయంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు .నాణ్యతలో రాజీ పడితే సంబంధిత ఏజెన్సీలను బ్లాక్లిస్ట్ చేయడంతో పాటు అధికారులపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవాలంటే క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు. నిధుల విడుదలలో ఇబ్బందులు ఉంటే ప్రభుత్వంతో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు తాను సిద్ధమని తెలిపారు.అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతర సమీక్షలు కొనసాగుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈకు సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈలు శివకుమార్, ఫైజన్, దివ్య తేజ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ బోణీ

## హాంకాంగ్‌పై ఘన విజయం..

ఆసియా కప్ టీ20 2025లో బంగ్లాదేశ్ జట్టు అద్భుత విజయం నమోదు చేసింది. గ్రూప్-బీలో తమ మొదటి మ్యాచ్‌లోనే హాంకాంగ్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంకా 14 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేధించిన బంగ్లా.. టోర్నమెంట్ ప్రయాణాన్ని విజయంతో ప్రారంభించింది. మరోవైపు, ఇది హాంకాంగ్‌కు వరుసగా రెండో ఓటమి కావడంతో, టోర్నమెంట్లో వారిపై ఒత్తిడి పెరిగింది.

**హాంకాంగ్ బ్యాటింగ్..**

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్, తమ బౌలింగ్ విభాగంతో ఆకట్టుకుంది. తంజీమ్ హసన్ సాకిబ్ (2/21), రిషద్ హొస్సేన్ (2/31) కీలక వికెట్లు తీసి హాంకాంగ్‌ను కట్టడి చేశారు. మహెది హసన్, ముస్తాఫిజుర్ రెహ్మాన్ కూడా కట్టుదిట్టమైన బౌలింగ్ చేయడంతో హాంకాంగ్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 143 పరుగులకు పరిమితమైంది. హాంకాంగ్ తరపున కెప్టెన్ నిజాకత్ ఖాన్ (40 బంతుల్లో 42 పరుగులు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

**బంగ్లాదేశ్ ఛేజింగ్..**

ఇక 144 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ ఆరంభంలో తడబడింది. పవర్‌ప్లేలోనే రెండు వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు పర్వేజ్ హుస్సైన్ ఎమోన్ (14), తంజీద్ హసన్ (14) తక్కువ స్కోరుకే అవుటయ్యారు. ఆ సమయంలో.. మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన లిటన్ దాస్, తౌహీద్ హ్రిదోయ్ తో కలిసి ఇన్నింగ్స్‌ను స్థిరపరిచాడు.

ఈ జోడీ మూడో వికెట్‌కు 95 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పింది. లిటన్ దాస్ కేవలం 39 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 59 పరుగులు చేసి జట్టు విజయాన్ని సులభతరం చేశాడు. అతని దూకుడు ఇన్నింగ్స్%ౌ% బంగ్లాదేశ్‌కు విజయాన్ని అందించింది.




చివరికి, లిటన్ దాస్ ఔటైన తర్వాత, తౌహీద్ హ్రిదోయ్ (36 బంతుల్లో 35, నాటౌట్) క్రీజులో ఉండి జట్టును విజయతీరాలకు చేర్చాడు. బంగ్లాదేశ్ 18వ ఓవర్లోనే లక్ష్యాన్ని చేరుకుని 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

హాంకాంగ్ బౌలర్లలో అతీక్ ఇక్బాల్ (2/14) ఒక్కడే ఆకట్టుకోగా, మిగతా బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. హాంకాంగ్‌కు 143 పరుగుల లక్ష్యం బంగ్లాదేశ్‌ను ఆపలేకపోయింది.

## భారత్-పాకిస్తాన్ మ్యాచ్ రద్దు అవుతుందా?




ఆసియా కప్ 2025లో భారత జట్టు అద్భుతమైన ప్రారంభం చేసింది. మొదటి మ్యాచ్‌లో భారత్ యూఏఈని 9 వికెట్ల తేడాతో ఓడించింది. ఇప్పుడు టీమ్ ఇండియా తదుపరి మ్యాచ్ సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడాల్సి ఉంది. అయితే, అంతకంటే ముందు ఈ మ్యాచ్‌పై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కొంతమంది లా విద్యార్థులు భారత్-పాక్ మ్యాచ్‌ను రద్దు చేయాలని ఈ పిటిషన్ వేశారు. పహల్గామ్ దాడి తర్వాత మ్యాచ్ నిర్వహించడం ప్రజలను, అమరులైన భారత సైనికులను అవమానించడమేనని వాదనలు వినిపించారు.గురువారం నాడు సుప్రీంకోర్టు ఈ వాదనను తోసిపుచ్చింది. నలుగురు లా విద్యార్థులు ఊర్వశి జైన్ నేతృత్వంలో పిటిషన్ దాఖలు చేశారు. ఊర్వశిని జస్టిస్ జె.కె. మహేశ్వరి, విజయ్ బిష్ణోయ్ ముందు ప్రవేశపెట్టగా, మ్యాచ్‌ను ఆపకూడదని సుప్రీంకోర్టు ఆదేశించింది.పిటిషనర్ల తరపు న్యాయవాది ఈ కేసును శుక్రవారానికి వాయిదా వేయాలని కోరారు. మ్యాచ్ ఆదివారం, సెప్టెంబర్ 14న జరగాల్సి ఉంది. అయితే, సుప్రీంకోర్టు ధర్మాసనం "మ్యాచ్‌ను ఆపకూడదు" అని పేర్కొంది. మరోవైపు న్యాయవాది మళ్లీ డిమాండ్ చేస్తూ కనీసం కేసును రిజిస్టర్ చేయాలని కోరగా, సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టంగా తిరస్కరించింది. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్-పాకిస్తాన్ మ్యాచ్ నిర్వహించడం దేశ గౌరవానికి భంగం కలిగించడమేనని, అమరులైన భారత సైనికులు, ప్రాణాలు కోల్పోయిన వారిని అవమానించడమేనని వాదనలు వినిపించారు. క్రికెట్‌ను దేశ ప్రయోజనాల కంటే ఎక్కువ పరిగణించకూడదని వాదించారు.



## అభిషేక్ శర్మ వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్

### కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసల జల్లు

విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మపై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసల జల్లు కురిపించాడు. పరిస్థితులతో సంబంధం లేకుండా చెలరేగడమే అభిషేక్ శర్మ శైలి అని కొనియాడాడు. ఈ కారణంతోనే అతను వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా నిలిచాడని తెలిపాడు. ఆసియా కప్ 2025లో భాగంగా యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. అభిషేక్ శర్మ(16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30), శుభ్‌మన్ గిల్(9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 20 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో 93 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని అందుకుంది.ఈ మ్యా చ్ అనంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. అభిషేక్ శర్మ అప్రోచ్‌ను ప్రశంసించాడు. పిచ్ కండిషన్స్ గురించి తెలుసుకునేందుకే బౌలింగ్ ఎంచుకున్నానని చెప్పాడు. 'పిచ్ ఎలా ఉందో చూడాలనుకున్నాం. అందుకే టాస్ గెలవగానే బౌలింగ్ ఎంచుకున్నా. రెండో ఇన్నింగ్స్‌లో కూడా వికెట్ అలానే ఉంది. మా కుర్రాళ్లు సమష్టి ప్రదర్శన కనబర్చారు. మైదానంలో మేం మంచి వైఖరితో పాటు శక్తితో ఆడాలనుకున్నాం. అదే మాకు లభించింది. మా జట్టులో చాలా మంది ఆటగాళ్లు ఇటీవల ఛాంపియన్ ట్రోఫీలో ఇక్కడ ఆడారు. పిచ్ బాగానే ఉంది. కానీ కాస్త నెమ్మదిగా ఉంది. స్పిన్నర్ల ప్రభావం ఉంటుంది. ఇక్కడ ఇప్పుడు చాలా వేడిగా ఉంది. కుల్దీప్ యాదవ్ బాగా బౌలింగ్ చేశాడు. హార్దిక్, శివమ్ దూబే, బుమ్రా సహకారం అందించా రు.అభిషేక్ శర్మ ప్రస్తుతం వరల్డ్ నెంబర్ వన్ బ్యాటర్. అందుకు కారణం ఇదే. అతను తన విధ్వంసకర బ్యాటింగ్ తో జట్టుకు టోన్ సెట్ చేస్తాడు. మేం 200 పరుగులు చేయాల్సి ఉన్నా.. 50 పరుగులు లక్ష్యాన్ని ఛేధించాల్సి ఉన్నా అతని అప్రోచ్ మాత్రం మారదు. ఈ రోజు అతను అద్భుతంగా ఆడాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్ కోసం మా ఆటగాళ్లంతా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ 13 ఓవర్లలో 57 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అలిషన్ షరఫు(17 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 22), కెప్టెన్ ముహమ్మద్ వసీం (22 బంతుల్లో 3 ఫోర్లతో 19) మినహా అంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భారత వెరటన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్(4/7), పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే(3/3) అద్భుత బౌలింగ్‌తో యూఏఈ పతనాన్ని శాసించారు. జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 4.3 ఓవర్లలోనే వికెట్ నష్టానికి 60 పరుగులు విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మ(16 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 30), శుభ్‌మన్ గిల్(9 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 20 నాటౌట్), సూర్య కుమార్ యాదవ్(2 బంతుల్లో సిక్స్‌తో 7 నాటౌట్) మెరుపు లు మెరిపించారు. యూఏఈ బౌలర్లలో జునైద్ సిద్ధిఖి ఒక వికెట్ తీసాడు.

## హార్దిక్ పాండ్యాతో పోల్చడాన్ని ఖండించిన శివమ్ దూబే




శివమ్ దూబే తాను హార్దిక్ పాండ్యాతో తనను పోల్చుకోవడం సరికాదని చెప్పాడు. ముంబై ఇండియన్స్ కెప్టెన్ తనకు అన్నయ్య లాంటివాడని, అతడి నుంచి నిరంతరం నేర్చుకుంటున్నానని తెలిపాడు. బుధవారం, సెప్టెంబర్ 10న దుబాయ్‌లో యూఏఈకి వ్యతిరేకంగా జరిగిన ఆసియా కప్ 2025 గ్రూప్ ఎ మ్యాచ్‌లో అద్భుతమైన బౌలింగ్ తర్వాత దూబే మీడియాతో మాట్లాడాడు. చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్ కేవలం నాలుగు పరుగులకు మూడు వికెట్లు తీశాడు. దీంతో భారత జట్టు కేవలం 13.1 ఓవర్లలో యూఏఈని 57 పరుగులకే ఆలౌట్ చేసింది. భారత జట్టు ఇద్దరు మీడియం-పేస్ ఆల్‌రౌండర్లను ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంచింది. జస్‌ప్రీత్ బుమ్రా ఒక్కడే స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. మిగిలిన బౌలింగ్‌కు శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా ఉన్నారు. శివమ్ దూబే కేవలం రెండు ఓవర్లలో మూడు వికెట్లు తీసి తన ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దూబే మాట్లాడుతూ, "హార్దిక్ నుండి నేను నేర్చుకుంటూ ఉంటాను. అతను నాకు అన్నయ్య లాంటివాడు. ఐపీఎల్, అంతర్జాతీయ క్రికెట్‌లో అతని అనుభవం చాలా ఎక్కువ. అతని నుండి నేను ఎంత నేర్చుకోగలిగితే అంత నేర్చుకోవాలని అనుకుంటున్నాను. నేను ఎప్పుడూ నన్ను అతనితో పోల్చుకోవాలనుకోలేదు" అని చెప్పాడు. దూబే, హార్దిక్ ఇద్దరూ పేస్-బౌలింగ్ ఆల్‌రౌండర్లు. అయితే, భారత జట్టు వారిని వేర్వేరు పాత్రల కోసం ఉపయోగిస్తోంది. ఇద్దరూ 2024లో టీ20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో ఉన్నారు. హార్దిక్ టీమిండియా లిమిటెడ్ ఓవర్ల ఫార్మాట్‌లో ఒక ముఖ్య ఆటగాడిగా స్థిరపడ్డాడు. కానీ, దూబే ఇంకా తనకి వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుంటున్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి దూబే ఏడు మ్యాచ్‌లలో బౌలింగ్ చేసి ఎనిమిది వికెట్లు తీశాడు. గంభీర్, బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఇచ్చిన ప్రోత్సాహం గురించి గుర్తు చేసుకుంటూ దూబే.. "కెప్టెన్, కోచ్ నాకు బౌలింగ్ చేస్తానని ముందే చెప్పారు. మాకు నీపై నమ్మకం ఉందని వారు అన్నారు. నా బౌలింగ్ కోచ్ నాకు చాలా విషయాల్లో సహాయం చేశారు. అవకాశం వచ్చినప్పుడు బౌలింగ్ చేసేందుకు నేను రెడీ అవుతున్నాను. ఈ రోజు నా ప్రదర్శన దాని రిజల్ట్" అని అన్నాడు. మోర్కెల్‌తో తన సంభాషణల గురించి దూబే చెబుతూ.. "ఇంగ్లాండ్ సిరీస్‌లో, అతను నాకు కొన్ని ముఖ్యమైన చిట్కాలను అందించాడు. అతను క్రీజ్‌ను ఉపయోగించుకుని, స్టంప్స్‌కు దూరంగా బౌలింగ్ చేయమని చెప్పాడు. అతను నా స్లో బంతులను మెరుగుపరుచుకోవడానికి సలహా ఇచ్చాడు. నేను చాలా కాలం నుండి దానిపై వర్క్ చేస్తున్నాను. అతను నా రన్-అప్‌ను కూడా అడ్జస్ట్ చేయడానికి సహాయం చేశాడు. ఈ మార్పుల వల్ల నేను బాగా బౌలింగ్ చేయగలుగుతున్నాను." అంటూ చెప్పుకొచ్చాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ తెలివిగా దూబేకు బౌలింగ్ అవకాశం ఇచ్చాడు. ఇది రాబోయే కఠినమైన మ్యాచ్‌లకు సిద్ధం కావడానికి భారత్‌కు సహాయపడింది. దూబే ప్రదర్శన జట్టు మేనేజ్‌మెంట్‌కు బౌలింగ్ కాంబినేషన్‌లో మరింత సౌలభ్యం ఇచ్చింది. ఆదివారం (సెప్టెంబర్ 14)న భారత జట్టు తన దాయాది పాకిస్తాన్‌తో దుబాయ్‌లో తలపడనుంది. ఈ హై-ఓక్టేన్ మ్యాచ్‌లో కూడా దూబే తన ఫామ్‌ను కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అంపైర్లంతా మగువలే!

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ నియంత్రణ మండలి(ఐసీసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. తొలిసారి మహిళలతో కూడిన పూర్తి స్థాయి అంపైర్ ప్యానెల్, మ్యాచ్ అఫిషియన్స్ జాబితాను ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి భారత్, శ్రీలంక వేదికగా జరిగే ఈ టోర్నీలో షాందర్ ఫ్రిట్జ్, ట్రూడీ ఆందర్సన్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరించనున్నారు.ఎంతో అనుభవం కలిగిన క్లైర్ పోలోసాక్, జాక్వెలిన్ విలియమ్స్, స్యూ రెడ్‌ఫెర్న్‌లు 14 మంది సభ్యులతో కూడిన అంపైర్స్ ప్యానెల్‌లో ఉన్నారు. గత రెండు ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌లు, 2022లో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్‌లో పూర్తిగా మహిళా అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటికి 13 ఏళ్ల మహిళల వన్డే ప్రపంచకప్ చరిత్రలో మాత్రం ఇదే తొలిసారి. ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రశంసించాడు. ఈ నిర్ణయం మహిళల క్రికెట్‌ను మరింత ప్రోత్సహిస్తుందని, మరింత మంది మహిళలు ఈ ఆటను కెరీర్‌గా ఎంచుకుంటారని చెప్పారు. 'మహిళల క్రికెట్ ప్రయాణంలో ఇది ఓ సంచన నిర్ణయం. ఇది మహిళల క్రికెట్ మరింత అభివృద్ధి చెందేలా చేస్తుంది. పూర్తిగా మహిళా మ్యాచ్ అధికారుల ప్యానెల్‌ను ప్రకటించడం ఓ రికార్డ్ మాత్రమే కాదు. క్రికెట్‌లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి ఐసీసీ చేస్తున్న కృషికి ప్రతిబింబం ఇది.'అని జై షా తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే 8 జట్లు బరిలోకి దిగుతుండగా.. ఆతిథ్య దేశాలైన భారత్, శ్రీలంక మధ్య సెప్టెంబర్ 30న గౌహతి వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నీకి తెరలేవనుంది. అంపైర్లు: లారెన్ ఏజెన్‌బాగ్, కాండస్ లా బోర్డే, కిమ్ కాటన్, సారా దంబనేవానా, షాతిరా జాకిర్ జెసీ, కెర్రిన్ క్లాస్టే, జననీ ఎన్, నిమలి పెరీరా, క్లైర్ పోలోసాక్, బ్రిందా రాఠీ, స్యూ రెడ్‌ఫెర్న్, ఎలోయిస్ షెరిడాన్, గాయత్రి వేణుగోపాలన్, జాక్వెలిన్ విలియమ్స్


మ్యాచ్ రిఫరీలు: ట్రూడీ ఆందర్సన్, షాంద్రే ఫ్రిట్జ్, జి.ఎస్. లక్ష్మి, మిచెల్ పెరీరా





# సర్‌ప్రైజింగ్ లుక్‌లో తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయింది. అప్పుడు ఎంత అందంగా ఉందో, కెరీర్ ఆరంభంలో ఎంత జోష్‌తో ఉండేదో ఇప్పుడు అదే స్థాయి అందంగా, అదే స్థాయి జోష్‌తో కనిపిస్తోంది. తమన్నా అందంతో పాటు నటనలో మంచి ప్రతిభ ఉన్న నటి, అంతే కాకుండా డాన్స్ విషయంలో చాలా మంది స్టార్ హీరోలతో పోటీ పడి మరీ డాన్స్ వేసిన ఘనత ఆమెకు దక్కింది. అలాంటి మిల్కీ బ్యూటీ తమన్నా ఈ మధ్య కాలంలో కెరీర్ పరంగా ఒడిదొడుకులు ఎదుర్కొంటోంది. వ్యక్తిగతంగా లవ్ బ్రేకప్ మొదలుకుని స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు దక్కించుకోలేక పోవడం వరకు చాలా విషయంలో తమన్నా కాస్త ఇబ్బందిని ఎదుర్కొంటుంది. అందం విషయంలో మునుపటితో పోల్చితే మరింతగా అందంగా తయారు అయినప్పటికీ ఈమెను ఫిల్మ్ మేకర్స్ సినిమాల్లో ఎంపిక చేయడం లేదు. తమన్నా గ్రీన్ డ్రెస్ లో విభిన్నమైన హారం ధరించి, సింపుల్ లూజ్ హెయిర్ స్టైల్‌తో పెద్దగా మేకప్ లేకుండానే కనిపించింది. బ్రా లెస్ డ్రెస్ తో తమన్నా ఎప్పుడూ కన్నుల విందు చేస్తూ ఉంటుంది. ఈసారి కూడా మిల్కీ బ్యూటీ తమన్నా చూపులను తనవైపు తిప్పుకునేందుకు ఈ గ్రీన్ డ్రెస్ లో కన్నుల విందు చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఉంటే నెటిజన్స్ ఫోటోలను ఏ స్థాయిలో వైరల్ చేస్తారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు అదే తరహాలో తాజా తమన్నా ఫోటోలను నెటిజన్స్ తెగ లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు. తమన్నా అఫిషియల్‌గా ఈ ఫోటోలను తన ఇన్‌స్టా ఫేజీలో షేర్ చేయలేదు. కానీ మీడియా వారు తీసిన ఈ ఫోటోలను షేర్ చేసిన సమయంలో వైరల్ అవుతున్నాయి.



# నేడు థియేటర్లలోకి మిరాయ్ మూవీ



హను-మాన్' చిత్రంతో నటుడిగా దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందాడు తేజ సజ్జా సూపర్‌హీరో మూవీ 'మిరాయ్' తో మరోసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి పంచేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమా ఈ నెల 12న విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్ విజువల్స్‌తో సినీ ప్రియుల్లో అంచనాలు పెంచింది. రాముడి పాత్రలో స్టార్ హీరో నటించారంటూ ప్రచారం జరగ్గా, ఏఐ సాయంతో ఆ క్యారెక్టర్ రూపొందించారని మరోవైపు రూమర్లు వచ్చాయి. -ట్రైలర్‌లో రాముడిని పూర్తిగా చూపించని చిత్ర బృందం థియేటర్లలోనే ప్రేక్షకులకు ఆ సర్‌ప్రైజ్ ఇవ్వనుంది. తనకు బాల్యం నుంచీ సోషియో ఫాంటసీ చిత్రాలంటే ఇష్టమని తేజ చెప్పాడు. నిజ జీవితంలో చేయలేని మ్యాజిక్స్‌ను తెరపై చూపించడంలో థ్రిల్ ఉంటు-ందని పేర్కొన్నాడు. మిరాయ్ అంటే భవిష్యత్తుపై ఆశ అని తెలిపాడు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో మంచు మనోజ్ విలన్‌గా కొత్త కోణాన్ని ఆవిష్కరించనున్నారు. శ్రియ కీలక పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్.

# ఎన్టీఆర్ మూవీతో రుక్మిణి సెంటిమెంట్ బ్రేక్ అయ్యేనా?

కన్నడ మూవీ 'సప్త సాగరదాచే ఎల్లో' తో తెలుగు ప్రేక్షకుల్లోనూ మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ రుక్మిణి వసంత్. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపుతో రుక్మిణి పలు కన్నడ సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. అదే సమయంలో తెలుగులో 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాలో నటించింది. కన్నడంలో హిట్ సొంతం చేసుకున్న రుక్మిణి వసంత్ తెలుగులో మొదటి సినిమా అప్పుడో ఇప్పుడో ఎప్పుడో తో నిరాశ పరిచింది. టాలీవుడ్‌లో ఈ అమ్మడికి మొదటి సినిమాతోనే ఫ్లాప్ పడింది. ఈ ఏడాది తమిళ్‌లోనూ రుక్మిణి వసంత్ ఎంట్రీ ఇచ్చింది. కోలీవుడ్‌లో ఏస్, మధరాసి సినిమాలతో రుక్మిణి వసంత్ ఎంట్రీ ఇచ్చింది. రెండు సినిమాలు ఈమెకు నిరాశనే మిగిల్చాయి. సౌత్‌లో తక్కువ సమయంలోనే మూడు భాషల్లోనూ నటించే అవకాశాలు వచ్చినప్పటికీ ఈ అమ్మడికి లక్ కలిసి రాకపోవడంతో నిరాశే మిగిలింది.

కేజీఎఫ్, సలార్ మేకర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా రూపొందుతున్న క్రేజీ పాన్ ఇండియా మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా రుక్మిణి నటిస్తున్న నేపథ్యంలో ఆమె క్రేజ్ ఇప్పటికే పెరిగింది. టాలీవుడ్‌లో డ్రాగన్ విడుదలకు ముందే మరిన్ని సినిమాలను చేసే అవకాశాలు దక్కించుకునే అవకాశం ఉంది. కానీ డ్రాగన్ సినిమా విడుదల తర్వాతే తెలుగులో ఈమె సినిమాలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పటి వరకు రుక్మిణి తెలుగు లో కొత్త సినిమాలకు ఓకే చెప్పలేదు. వచ్చే ఏడాది సమ్మర్ తర్వాత ఎన్టీఆర్ డ్రాగన్ సినిమా విడుదల కాబోతుంది. ప్రశాంత్ నీల్ సినిమా అంటే హీరోయిన్స్‌కు పెద్దగా ప్రాముఖ్యత ఉండదు అంటారు. కానీ ఈ సినిమాలో మాత్రం రుక్మిణి వసంత్ పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని అంటున్నారు.




# ఐశ్వర్య ఫోటోలు వాడడానికి లేదు

## వాడితే కఠిన చర్యలు తప్పవన్న కోర్టు

ఇకపై ఐశ్వర్య అనుమతి లేకుండా ఆమె ఫోటోలు వాడడానికి వీల్లేదని న్యాయస్థానం ఆదేశించింది. ఐశ్వర్య ఫోటోలు దుర్వినియోగం చేయడం వల్ల ఆమెకు ఆర్థికంగా నష్టం కలిగించడమే కాకుండా ఆమె గౌరవం, ప్రతిష్ఠ ను దెబ్బతీసినట్లేనని కోర్టు పేర్కొంది. ఈమేరకు ఆమె ప్రచార, వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తామని కోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ ఎవరైనా విడితే కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ హైకోర్టు హెచ్చరించింది. అనుమతి లేకుండా తన ఫోటోలు వాడుతున్నారంటూ ఇటీవల నటి ఐశ్వర్యారాయ్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ కేసులో గురువారం న్యాయస్థానం తీర్పునిచ్చింది.

ఐశ్వర్య పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అందులో గుర్తించిన యూఆర్ఎల్‌లను తొలగించి బ్లాక్ చేయాలని ఇ-కామర్స్ వైబ్‌సైట్‌లను, గూగుల్ సహా ఇతర ఎ÷-లాట్‌ఫార్మ్‌లను దిల్లీ హైకోర్టు ఆదేశించింది. నోటీ-సులు అందిన 72 గంటల్లోపు పిటిషన్‌లో ఐశ్వర్య పేర్కొన్న యూఆర్ఎల్ బ్లాక్ చేయాలని పేర్కొంది. ఆ యూఆర్ఎల్స్‌ను ఏడు రోజుల్లో బ్లాక్ చేసేలా ఆదేశాలివ్వాలని కేంద్ర ఐటీ-, సమాచార శాఖకు కోర్టు సూచించింది. ఈ కేసులో తదుపరి విచారణ జనవరి 15న జరగనుంది. ఇక ఇదే విషయంపై ఐశ్వర్య భర్త, నటుడు అభిషేక్ బచ్చన్ కూడా దిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలవుతున్న సైయారా




బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అందుకున్న సైయారా చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ- వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు-ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాకు మోహిత్ సూరి దర్శకత్వం వహించగా.. ఆహాన్ పాండే, అనిత్ పడ్డా హీరో హీరోయి-న్‌లుగా నటించారు. ఆషిఖీ 2, ఎక్ విలన్ వంటి బ్లాక్ బస్టర్ల తర్వాత మోహిత్ సూరి దర్శకత్వంలో ఈ సినిమా రావడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఆ అంచనాలను అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించింది. మొదటిరోజు నుంచే భారీ కలెక్షన్లు రాబడుతున్న ఈ చిత్రం ఇటీవల రూ.581 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టినట్లు-చిత్రబృందం యష్‌రాజ్ ఫిలిమ్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా సరికొత్త రికార్డును అందుకుంది. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చి అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా ఈ సినిమా నిలిచింది. కేవలం ఇండియాలోనే రూ.400 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించగా.. వరల్డ్ వైడ్‌గా రూ.169 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ రానుడటంతో ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

# రంగీలా రీ రిలీజ్‌ను ప్రకటించిన రామ్‌గోపాల్ వర్మ




బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ సినిమాలలో ఒకటైన 'రంగీలా' సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించాడు ఆ చిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ. ఈ సినిమా విడుదలై సెప్టెంబర్ 8 నాటికి 30 ఏళు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ 'అల్ట్రా మీడియా' ఈ సినిమాను త్వరలోనే 4కే వెర్షన్‌లో రీ రిలీజ్ చేయబోతుందని వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపాడు. రంగీలా' సినిమా 1995లో విడుదలై బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో ఆమిర్ ఖాన్, ఊర్మిళ మాతోండ్కర్, జాకీ ష్రాఫ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమాతోనే ఏ.ఆర్. రెహమాన్ బాలీవుడ్‌కి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. ఈ చిత్రానికి ఆయన అందించిన పాటలు అప్పట్లో సంచలనం సృష్టించాయి. అయితే ఈ సినిమా మళ్లీ థియేటర్లలో ఎప్పుడు విడుదలవుతుందనేది ఇంకా స్పష్టంగా తెలియదు, కానీ అక్టోబరులో రీ-రిలీజ్ అయ్యే అవకాశం ఉన్నట్లు- తెలుస్తుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# సువెన్ ఫార్మా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- పరిశ్రమ ఎదుట నిరాహార దీక్ష
- సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు కే. రాజయ్య




**పటాన్ చెరు, సెప్టెంబర్ 11(సమయం న్యూస్) :** పాశమైలారం పరిశ్రమల ప్రాంతంలోని సువెన్ ఫార్మా కంపెనీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె. రాజయ్య శుక్రవారం నుండి నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ యాజమాన్యం సమస్యలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు, భద్రతా సదుపాయాలు, ఉద్యోగ భద్రత, కార్మిక హక్కుల పరిరక్షణ వంటి అంశాలను నిర్లక్ష్యం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సంవత్సరాలుగా పనిచేస్తున్న శాశ్వత కార్మికులను కాంట్రాక్టు పేరిట తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, దీనిని కార్మిక సంఘాలు ఏ విధంగానూ సహించబోవని హెచ్చరించారు. ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వైద్య సదుపాయాలు, రక్షణ పరికరాలు అందించకపోవడం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని, అయినప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాజయ్య ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీక్షలను మరింత తీవ్రతరం చేస్తామని, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ దీక్షకు పలువురు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు సంఘీభావం తెలిపారు.

# వాతావరణ మార్పులపై బీఈఈ దక్షిణాది రాష్ట్రాల సలహాదారు సమర్పించిన నివేదికను విడుదల చేస్తున్న తెలంగాణ

- విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్




**హైదరాబాద్ సెప్టెంబర్ 11( సమయం న్యూస్) :** సమగ్ర ఇంధన సామర్థ్యం చారిత్రక బాధ్యతఉజాలా ద్వారా రూ. 20 వేల కోట్ల మేర విద్యుత్ బిల్లుల ఆదాఅదే తరహాలో ఎంఎస్ఎంఈల్లో అదితి పథకం మంచి ఫలితాలనిస్తుంది

పర్యావరణ పరిరక్షణకోసం చేపట్టిన మూసీ నది పునరుద్ధరణకు దోహదంఆర్థిక వృద్ధి, ఉద్యోగాల కల్పనతోపాటు భూతాపాన్ని తగ్గించడంలో ఉపయుక్తం

అందుకే ఇంధన సామర్థ్య చర్యలను అందరూ ఉద్యమంలా చేపట్టాలితెలంగాణ విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్ పిలుపునానాటికి దేశంలో పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించడంలో భాగంగా ఇంధన-సమర్థవంతమైన సాంకేతికతలను స్వీకరించడానికి అన్ని ప్రభుత్వాలు సమగ్ర వ్యూహాన్ని అనుసరించాలని తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్ పిలుపు నిచ్చారు. బీఈఈ దక్షిణాది రాష్ట్రాల మీడియా సలహాదారు వివిధ రంగాల ప్రముఖులతో ఇంధన సామర్థ్య చర్యల అమలుపై చేస్తున్న సంప్రదింపులలో భాగంగా విజిలెన్స్ కమిషనర్గా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న గోపాల్ను కలిసి చర్చించారు. పట్టణాభివృద్ధి, పర్యావరణ రంగంలో అనేక సంవత్సరాలు సేవలందించిన ఎంజీ గోపాల్ ఇంధన-సమర్థవంతమైన సాంకేతికతలను స్వీకరించడంలో ఎంఎస్ఎంఈలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించిన అసిస్టెన్స్ ఫర్ డిప్లాయిమెంట్ ఆఫ్ ఎనర్జీ ఎఫిషియంట్ టెక్నాలజీ ఇన్ ఇండస్ట్రీస్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ (అధితి) పథకంతో సహా వినూత్న పర్యావరణ, ఇంధన సామర్థ్య కార్యక్రమాలపై ఆయన అభిప్రాయాలను సేకరించారు. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, పోటీతత్వాన్ని పెంచడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఈ పథకం యొక్క ఉపయోగాలను ఆయన నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా ఎంజీ గోపాల్ మాట్లాడుతూ, ఇప్పటికే ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు చేస్తున్న కృషిని గుర్తుచేస్తూ అన్ని రాష్ట్రాల్లో దీనిని ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో 35 సంవత్సరాలకు పైగా సేవ చేసిన సీనియర్ అధికారిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల భాగస్వామ్యంతోపాటు విద్యుత్ వినియోగదారుల అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటంతోపాటు పర్యావరణ పరిరక్షణకు చేయూతనిచ్చినట్లవుతుందని అన్నారు. దేశంలో 2030 నాటికి ఒక బిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతోపాటు 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు కమిషనర్ వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో అందునా మరీ ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఈ జాతీయ లక్ష్యాలను సాధించడంలో కీలక పాత్ర పోషిస్తా యని పేర్కొన్నారు. ఇంధన సామర్థ్య చర్యలను పెద్ద ఎత్తున చేపట్టి నిర్దిష్ట కార్యాచరణతో అమలు చేస్తే ఈ రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రమే 20 శాతం కార్బన్ ఉద్గారాలను తగ్గించడం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఉజాలా పథకం మంచి ఫలితాలనిచ్చింది...**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉజాలా, ఇ-మొబిలిటీ వంటి వివిధ విద్యుత్ పొదుపు కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాలు పర్యావరణ, ఆర్థిక స్థిరత్వానికి రాష్ట్రం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని చెప్పారు. మరీ ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన మూసీ నది ప్రక్షాళణలో ఇది మరింతగా దోహదపడుతుందన్నారు. అంతేకాకుండా ఇది ఆర్థిక ఉత్ప్రేరకంగా కూడా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమం పర్యావరణ స్థిరత్వంపై ప్రధాన ప్రభావాన్ని చూపడంతోపాటు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గిస్తుందని అన్నారు. ఈఈఎస్ఎల్ ఉన్నత్ జ్యోతి కింద ఉజాలా పథకం ద్వారా అందరికీ ఎల్ఈడీ బల్బులు పథకం విజయాన్నిఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ 2015 నుండి గృహాలకు ఈ పథకం కింద ఎల్ఈడీ బల్బులను అందించడం ద్వారా దాదాపు రూ. 20 వేల కోట్లకు పైగా విద్యుత్ బిల్లులను ఆదా చేసినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయని బీఈఈ మీడియా సలహాదారు చెప్పారు. దీనిపై స్పందించిన ఎంజీ గోపాల్ మాట్లాడుతూ, భూతాపాన్ని కాపాడుతూ జీవనోపాధిని మెరుగుపరచడంలో ఇంధన సామర్థ్యం యొక్క ప్రాముఖ్యతకు ఈ పథకం ద్వారా అంకురార్పణ జరిగినట్లు వివరించారు. పునరుత్పాదక, ఇంధన-సమర్థవంతమైన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం వల్ల ఉద్యోగాలను సృష్టించడం, సహజ వనరులను సంరక్షించడం, కాలుష్యాన్ని తగ్గించడం సాధ్యమవుతుందన్నారు. దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించే కార్యక్రమాలకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థలు సహా అన్ని ఎస్డీఏలకు పంపిన సమాచారంలో బీఈఈ కార్యదర్శి మిలింద్ డియోర్ ఎనర్జీ ఎఫిషియెన్సీ కార్యక్రమాల అమలును తీవ్రతరం చేయాలని సూచించారు. అలాగే అదితి పథకం విజయవంతం కావడానికి రాష్ట్ర స్థాయిలో రోడ్ మ్యాప్ను సిద్ధం చేయాలని కోరారు. ప్రభుత్వ, ప్రజా భవనాలలో ఇంధన సామర్థ్య చర్యలు అమలులో మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఒడిశాలతో పాటు తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని బీఈఈ మీడియా సలహాదారు తెలిపారు.

### బోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు,మునగ వంటి

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు

- ఎకరానికి లక్షన్నర ఆదాయం.



**తొర్రూరు, నెల్లికుదురుసెప్టెంబర్ 11 ( సమయం న్యూస్).:** గురువారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తొర్రూరు, నెల్లికుదురు మండలం లోని పలు గ్రామాలలో ఉద్యాన పంటలు పరిశీలించి రైతులకు పలు సూచనలు ను చేశారు. రైతులు ఎత్తు మడులు, మల్చింగ్, పందిరి సాగు, ట్రెల్లిస్ సాగు, సేంద్రియ పద్ధతులు పాటించాలని అన్నారు. బోర్లు బావులు కింద ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు, పూలు, పసుపు,మునగ, మల్బరీ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్షన్నర వరకు ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి B. మానస, హార్టికల్చర్ విస్తరణ అధికారి టి. విజయ్ పాల్ రెడ్డి, బిందు సేద్య జిల్లా కోఆర్డినేటింగ్ అధికారులు అశోక్, హరీష్, రైతులు రమేష్, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

# విధులలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధిస్తాం

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాల పల్లి సెప్టెంబర్11( సమయం న్యూస్).:** గురువారం మహదేవ్పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను తనికి చేసి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని, జనరల్ వార్డును, బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల గ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంత మంది కాంట్రాక్ట్ వైద్యులు విధులకు హాజరు కాకుండా జీత భత్యాలు పొందుతున్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలలో కోతలు విధించాలని ఆసుపత్రి సూపరిన్డెంట్ నుఆదేశించారు. బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ కు భవన నిర్మాణం పూర్తి అయ్యిందని సిబ్బందిని నియమిస్తామని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం బి.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వసతి గృహానికి కావలసిన ప్రహరీ గోడ నిర్మాణం, కిటికీలు, తలుపులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపరిన్డెంట్ విద్యావతి, ఆర్.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి ఉన్న లేకున్నా పేదలకు సేవ చేస్తా

- బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..
- మాజీ ఎమ్మెల్సీ షారుఖ్ హుస్సేన్



**రాయపోల్. సెప్టెంబర్ 11.** తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక నియోజకవర్గ పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యమని,ఆపదలో ఉన్న బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన గ్రామ సీనియర్ నాయకులు ఎంకోల బాలయ్య అతని భార్య రాజవ్వ మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలగే అదే గ్రామానికి చెందిన జెర్ర లచ్చవ్వ భర్త మల్లయ్యలు మృతి చెందగా వారి కుమారుడు కిష్టయ్య కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తాను 35 సంవత్సరాల నుంచి పదవిలో ఉన్నా లేకున్నా బడుగు,బలహీన వర్గాల ప్రజల మధ్య ఉన్నానని వారి ఆశీస్సులతో తాను ఇంత స్థాయికి ఎదిగానని అయినప్పటికీ తాను పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ఆపదలో ఉన్న ఎవరైనా ఫోన్ కాల్ చేస్తే వెంటనే వారి కుటుంబాలను పరామర్శించి సాహాయ సహకారాలు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రతి పండుగలకు ఏదోరకంగా సహాయ సహకారాలు దాతాల సహకారంతో సహాయం తోచిన విధంగా అందిస్తున్నామని గుర్తు చేశారు. తనకు రాజకీయ ఓనమాలు నేర్పిన దుబ్బాక నియోజకవర్గ ప్రజలను జీవితాంతం మరిచిపోనని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి దౌల్తాబాద్. రాయపోల్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకింది మంజూరు,నాయకులు జెర్ర యాదయ్య,కిష్టయ్య, రాజయ్య, మైపాల్, ముత్యాల వెంకటయ్య,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో తెలంగాణ - నార్త్ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 11 ( సమయం న్యూస్).** తెలంగాణ రాష్ట్రంతో ఈశాన్య రాష్ట్రాల మధ్య శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక పరమైన బంధాన్ని మరింతగా పటిష్ఠపర్చేందుకుగాను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆలోచనల మేరకు తెలంగాణ - నార్త్ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ అనే పేరుతో రెండు విడతలుగా మూడు రోజులు చొప్పున హైదరాబాద్ లో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఈ తెలంగాణ - నార్త్ఈస్ట్ కనెక్ట్, టెక్నో, కల్చరల్ ఫెస్టివల్ కార్యక్రమాల నిర్వహణపై గవర్నర్ కార్యాలయ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ నేడు సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సెర్ప్ సి.ఈ.ఓ దివ్య, కె. లక్ష్మీ, డైరెక్టర్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ మరియు ఛీఫ్ ఫెస్టివల్ కోఆర్డినేటర్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి. హెచ్. ప్రియాంక, పంచాయితీ రాజ్ శాఖ డైరెక్టర్ శ్రీజన, స్పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి సోని బాల దేవి, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కార్యాలయ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ, తెలంగాణా , ఈశాన్య రాష్ట్రాల మధ్య శాస్త్ర, సాంకేతిక, వైద్య, మహిళా సాధికారిత, సాంస్కృతిక, క్రీడలు తదితర కార్యక్రమాలలో భాగంగా రెండు విడతలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నవంబర్ 20, 21, 22 తేదీలలో మొదటి విడత, నవంబర్ 25, 26, 27 తేదీలలో రెండవ విడత కార్యక్రమాలను నిర్వహింస్తున్నట్టు వివరించారు. దీనిలో భాగంగా, తెలంగాణా, ఈశాన్య రాష్ట్రాల లకు సంబందించిన సాంస్కృతిక, సాహిత్య, మ్యూజికల్ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, ఇరు వైపులకు సంబందించిన ప్రముఖ సినిమాల ప్రదర్శన, మాహిళా సాధికారత, అభివృద్ధి తదితర అంశాలపై చర్చా వేదికలు, ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్టు అన్నారు. హైదరాబాద్ లో మొట్టమొదటి సారిగా నిర్వహించే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

# మద్దూరు సీ హెచ్ సీ పరిశీలించి జిల్లా కలెక్టర్

- ఎక్స్ రే సేవలను వీలైనంత త్వరగా ప్రారంభించాలి-కలెక్టర్ సిక్తా పట్నాయక్





**మద్దూరు,సెప్టెంబర్,11-09 (సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండల కేంద్రంలోని కమిటీ ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే సేవలను వీలైనంత త్వరగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం మద్దూరు సీ హెచ్ సీ ను ఆమె తనిఖీ చేసి, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, జనరల్ వార్డ్ ను పరిశీలించారు. ఆస్పత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని ఆరా తీశారు. కాడ నుంచి మంజూరైన రూ.25 లక్షల నిధులతో చేపట్టే ఆస్పత్రి ప్రహరీ గోడ నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయని ఆర్ ఎం ఓ పావని ని అడిగారు. అలాగే ఆస్పత్రికి మంజూరైన రూ.30 లక్షల జనరేటర్ వినియోగం గురించి వాకబు చేశారు. ఇంకా ఆస్పత్రికి అవసరమైన రిక్వైర్మెంట్ లు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంపౌండ్ వాల్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని, త్వరలోనే జనరేటర్ వినియోగంలోకి తీసుకువస్తామని పావని తెలిపారు. ఆస్పత్రికి సంబంధించి అండర్ గ్రౌండ్ వైరింగ్ సిస్టం అవసరమని పావని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ప్రతిపాదనలు పంపించి కాడ నిధుల నుంచి పనులు చేయించాలని సూచించారు. అవసరమైన మందులు ముఖ్యంగా పాము కాటు మందులు (యాంటీ వీనం) అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇంకా ఏవైనా రిక్వైర్మెంట్స్ ఉంటే ప్రతిపాదన సిద్ధం చేసి పూర్తి నివేదికను తయారు చేసుకోవాలని సూచించారు